R.No.M 3152. Estd. 1930.

జమీన్ రైతు

THE ZAMIN RYOT

A TELUGU NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)

సంపుటం 16 సంచిక 17 | శుక్రవారం - 20—4—45 - నెల్లూరు. | వెల 0—1—6.

చండాలిప్వని పెద్దలు.

ఉపోద్ఘాతం

మాతుండు కొనకాది మహామునులకొంచెప్పినట్లు యమకింకరాల విచిత్రగుప్తునకు ఇట్లని చెప్పుకొనెంగె. మన వారి ఏకత్వశ్రీ యేవిధంగానున్నదో తెలుపడానికిన్నీ, పాఠకులకు, చందాదారులకు, వివిధానుభవములు గలుపడానికిన్నీ యీ గ్రంథరచనకు పూనుకొంటున్నందుకు క్షమించ ప్రార్థన

కలిగినవారున్నూ, సమయిలో తిరగగలిగిన వారున్నూ, పెద్దకుటుంబీకులున్నూ, దాతయొక్క కుమారులున్నూ, రాసా విరంతరం పరిపాన్పుల ఖర్చు భరిస్తున్నూ అయిన ఒక రెడ్డి యువకుడు రు 8 ల చందా యివ్వవలసియుండగా తిరిగి తిరిగి వేసారి యేవిధంచేతను సాధ్యంగాక వెనక వారి పేరు పత్రికలో గూడా ప్రకటించాము. అంతకు ముందు కారణంలేక యివ్వలేదు. ఆవరం తనపేరు పత్రికలో ప్రచురించారన్న కారణంతో యివ్వలేదు. అంతే అప్పుడూ యివ్వలేదు, యిప్పుడూ యివ్వలేదన్నమాట. ఈ పత్రంతో మరొక పత్రికాధిపతి పోయి ఆశ్రయించడమే తడవుగా 20 మంది చందాదారుల చేర్పించి, రు 80 ల దాకా వసూలు చేసి యిచ్చినారు. యిట్లా సహాయపడ్డవారు, యిప్పించిన వారికి యివ్వని పోతడం, యివ్వనవసరం లేకపోయినా కల్పించుకొని సహాయపడడం, తెలియని తనమంటాను.

ఇప్పటికైనా ఆరెడ్డిగారు పశ్చాత్తాపపడి ఆ పాతబాకి యివ్వడం ఎంతేని సబబు. యివ్వకలిగి యివ్వకపోవటంమాత్రం క్షంతవ్యంకాదంటాను.

ఇలాంటివిషయాలు పైవారికి ఉపకరించవో యినా అలాంటి అకార్యాలు యితరులు చేయకుండుటకైయని యిట్టి చరిత్రలు ప్రకటించవలసి వస్తున్నవి.

కావున చందాదారులకు నామనవి యేమంటే? మీ పత్రికగాని తెప్పించుకొన్న వెంటనే విధ్యుక్తంగా చందాలు చెల్లించాలని. అధమం వి. పి. పంపిన తర్వాతనైనా చెల్లించాలని. అధమాధమం తిరుగా పుత్తరం వ్రాసిన తర్వాతనైనా చెల్లించాలని. రాకపోవడం రిప్లయికార్డు వ్రాసిన తర్వాతనైనా జవాబు వ్రాస్తూ చందాచెల్లించాలని ప్రార్థన.

ఆఖరుకు రిప్లయికార్డు వ్రాసిన తర్వాతగూడా ఆకార్డును తాము స్వంతానికి వాడుకొని అప్పుడుగూడా జవాబువ్రాయక, చందాపంపని వారినిగూర్చి పాఠకలోకం మాకేమిసలహాయిస్తుందో?

ఇట్లా అనేకవిధాల బాధించే పెద్దమనుష్యుల పేర్లు మున్ముందు ప్రకటిస్తాం క్షమించ ప్రార్థన.

— జమీన్ రైతు.

ప్రపంచశాంతి (!) సంస్థాపకులకు మహాత్ముని హెచ్చరిక

సుస్థిర ప్రపంచశాంతి చేకూరుటకు, విశాలమైన భారతభూమి సర్వతంత్ర స్వతంత్రయగుట ప్రథమ సోపానమని గాంధీజీ హెచ్చరించారు. అది జరుగని పక్షంలో ఏర్పరచదలచిన అంతర్జాతీయ సంస్థ నంటియు మరొక మారణహోమ హేతువు కాగలదనే భయాన్నిగూడ వెలిబుచ్చారు.

భారతదేశం స్వతంత్రగాక, ప్రజాప్రతినిధులకు శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశంలో ప్రాతినిధ్యం లేకపోవటంకన్న అసలు ప్రాతినిధ్యమే లేకుండుట ఉత్తమోత్తమం అనిగూడ గాంధీజీ ప్రకటించారు.

అంతర్జాతీయ రంగంలో స్వతంత్ర భారతపాత్ర అంతర్జాతీయ శాంతి సంస్థాపనకు కృషి చేయుటే అని నిరూపించుటకై 1942 ఆగష్టు 8 కొంగ్రెసు తీర్మాన భాగమును ఉల్లేఖించారు.

వ్యవసాయ కళాశాల

బెజవాడలో ఆంధ్ర వ్యవసాయ కళాశాలను స్థాపించదగునని చెబుతూ, అనగరాన్నే కళాశాలకు నిలయంగా ఎన్నుకోమని మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ, కామినేని వెంకటప్పయ్యగారి అధ్యక్షతన 5 వ తేదీన బెజవాడలో సమకూడిన కృష్ణాజిల్లా రైతు సంఘ కార్యవర్గం తీర్మానించింది.

నెల్లూరు మండల హిందూమహాసభ ఎన్నికలు.

ఆదివారము 29—4—45 తేదీ సాయంకాలము 7 గంటలకు మండలసభ ఎన్నికలు పురమందిరమున జరుగును. కావున సాఖలా చందాదారులెల్లరు విచ్చేయ ప్రార్థన. —కా. రామనాథము, కార్యదర్శి.

యుద్ధం:

బెర్లిన్ పతనం కాబోతున్నది.

జర్మనీరాజధానీనగరం బెర్లిన్ రేపో మాపో పతనం కానున్న ఉపద్రవస్థితి యేర్పడింది. నగరంమీదకు తూర్పున ఓడర్‌నది పడమరగట్టునుంచి రష్యాసేనాని ఝుకోవున్నూ, పడమరన ఎల్బ్‌నదిదాటిన మిత్రసైన్యాలున్నూ మహావేగంగా పురోగమిస్తున్నాయి. "కట్టుదిట్టములనోసాడిన జర్మన్ ప్రతిఘటన అంతమైనట్లే" అని జనరల్ మాంట్‌గోమరీ ప్రకటించాడు. లండనులో చర్చిల్ మంత్రివర్గంవారు అమితంగా జర్మనీ తెల్లజెండా యెత్తారనేవార్తకు కింపుకాయలుగాచేట్లు యెదురు చూస్తున్నారు. దక్షిణాన చెకోస్లావియా సరిహద్దుకు 8 మైళ్లదూరంలోనే సోవియట్ సైన్యం వుందట. ఈరంగంలో ఖమ్నిట్జ్ అను గొప్ప పారిశ్రామికనగరం మిత్రవర్గం కైవశమైంది. అక్కడనుంచిగూడ జనరల్ పాటన్ పురోగమిస్తున్నాడు. రష్యా సైన్యాలకు ఈయనకు మధ్య 66 మైళ్ల దూరమే. రెండుమూడు రోజులలో ఇరుసైన్యాలకు భాయిభాయిస్నేహం జరుగవచ్చు. బెర్లిన్ పడమరగా ఒకరంగంలో మిత్రసైన్యాలు 60 మైళ్ళదూరంలోనే వున్నాయి. మాగ్డిబర్గు, డెస్సౌ, హాల్లె, యూర్జిన్ మున్నగుముఖ్యపట్టణాలు మిత్రవర్గంచేతిక్కాయి. లీప్జిగ్, అను మరొక పారిశ్రామిక కేంద్రముకు మూడుతున్నది. అటు బెర్లిన్‌కు తూర్పున ఓడర్ దాటి పురోగమిస్తున్న రష్యాసైన్యాలు బెర్లిన్‌కు 18 మైళ్ళ దూరంలోకి చేరాయి. ఫిరంగిగుండ్ల మార్మోతలు బెర్లిన్‌లో వినవచ్చుచున్నవి. హిట్లర్ ఆఖరుసారిగా హెచ్చరిక చేశాడు, ప్రాణానికి తెగించి పోరాడాలనీ, వెనుకంజ వేసేవారిని చంపివెయ్యమనీ.

ఈనాటి యుద్ధస్థితిచూస్తే శాన్‌ఫ్రాన్సిస్కో లోకరక్షణ సభకు లోపుగనే బెర్లిన్ పతనము కావచ్చు ననిపిస్తున్నది. హాలెండులో కెనడా సైన్యాలు, మిత్రసైన్యాలు ఉత్తరతీరం వరకు విస్తరించాయి. పశ్చిమరంగంలో ఒక్కచోటమాత్రం జర్మన్‌దాడికి లోనై మిత్రసేనలక్కడగు వెనక్కు తగ్గవలసివచ్చింది; కాని మళ్లీ వెంటనే కోలుకుని ముందంజవేశాట. ప్రాన్సులో యింకా లక్షమంది జర్మన్ సైనికులున్నారట.

ఇటలీలోనూ మిత్రసైన్యాలు ఉత్తరాభిముఖంగా పెద్దదాడిప్రారంభించినవి. అచిరకాలంలోనే ఈ రంగంలోని మిత్రసైన్యాలున్నూ జర్మనీలో ప్రవేశించవచ్చు.

బర్మాలో మనవారు ముందుకు పోతున్నారు.

ఫిలిప్పైన్సు వేసవి రాజధాని బాగియోకు మూడు మైళ్లలో మెకార్థర్ సైన్యాలున్నాయి.

చైనాలో జపాను పై యెదురుదాడులు యిప్పుడిప్పుడే ప్రారంభం కాబోతున్నాయి. గాంధీజీ అన్నట్లు "యీయుద్ధ విజయం ఒకటి రెండు సంవత్సరాలలో మిత్రవర్గాలకు సంప్రాప్తించవచ్చు కాని మరోయుద్ధము యీ యుద్ధగర్భంలో పొదుగబడుతున్నది. ఇండియా లాంటి దేశాలుదాసినత్వంలో వుంటం మరొక మహా సంగ్రామమునకు హేతువౌయగును గదా!

జర్మనీయుద్ధం పూర్తికాగానే సార్వేమంది హిట్లరు యుద్ధం ప్రారంభిస్తారని, అందుకు అవసరమైన పరివారం అంతా చేరవేస్తున్నారని, కొన్ని వార్తలొస్తున్నాయి. ఒకవేళ అవి నిజమైనా, అదీకొన్నాళ్ల భాగవతమేగదా!

మలబారు జమీన్‌రైతు చట్టం

మలబారులో మక్తాలు, శిస్తులు, ధాన్యరూపేణా, వస్తురూపేణా యివ్వటం ఆచారం. కొందరు భూస్వాములు ధాన్యం బదులు డబ్బుగా యివ్వమని అడగటమూ ఆచారమే. ఇంతకు ముందు కాలంలో వెనుకటి 5 సంవత్సరాల సగటు ధర ప్రకారం ధాన్యానికి విలువగట్టి, ఆ డబ్బును శిస్తు క్రిందగాని మక్తా క్రిందగాని రైతులు యిస్తుండేవారు. ధాన్యంధర అధికంగావుండే దీనివల్ల భూస్వాములకు, తక్కువగా వుంటే రైతులకున్నూ ఇదినష్టం.

కాన ఈ లోపాన్ని (మలబార్ టెనెన్సీ ఆక్టు సెక్షన్ 61 (2)) ను సవరించారు. సవరించబడిన చట్టం ప్రకారం మక్తాధాన్యం లేక శిస్తుకు ఆ క్రిందటి నెలలోవున్న ధర కట్టి యివ్వాలి. ప్రతినెలా జిల్లా గజెట్‌లో కలెక్టరు ధరలు ప్రకటిస్తారు.

యుద్ధకాలంలోనేగాక, యుద్ధానంతరం మరి కొంతకాలంగూడ ఈ సవరణ అమలులోవుంటుంది. దీన్ని బట్టే చెప్పుకోవచ్చు భూస్వాముల లాభాల నిమిత్తమే సవరించబడిందని!

జగత్కథ:

ఫ్రిస్కో సభకు కేతిగాడు, బంగారక్కల బాపతు

ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ స్థానే, ట్రూమన్ అమెరికా ప్రెసిడెంటయినాడు. రూజ్‌వెల్ట్ మరణం లోకసంరక్షణకు హానికరమౌనో, కాదో గాని, అమెరికాలో ప్రజాబాహుళ్యానికి వెండెల్‌విల్కీ తర్వాత ఇంతకన్న గట్టి చాంపియన్ మరొకడు లేడంటే అతిశయోక్తికాదు. 1933 మార్చి 4 వ తేదీన రూజ్‌వెల్ట్ మొదట అధ్యక్షుడైనాడు. ఆర్థికమాంద్యం వచ్చింది. ధరలు పడినవి. ప్రజలకు ఊపిరిగట్టింది. బ్యాంకులలో డబ్బును తీసివేస్తుంటామని డిపాజిటర్లు పోర్లిబడ్డారు. తక్షణం వెంటనే రూజ్‌వెల్టు బ్యాంకులకు రెండు రోజులు సెలవు ప్రకటించారు. పిదప, వితిరాకేసుకునే డిపాజిట్ల మొత్తం ఇంతకన్న మించరాదని నిర్ణయించారు. దరిమిలాన కాసించి ధరలను నిలకడ చేశారు. రైతులకు ఋణసౌకర్యం అధికంచేసి, స్టాకును అన్యాయపు ధరలకు అమ్ముడు పోకుండా కాపాడినారు. కార్మికుల వేతనాలను, ఇతర హక్కులను సైతం రక్షించడానికి పాటుపడినారు.

నీగ్రోల అభ్యున్నతికికూడా ఎక్కువ కృషిచేయాలని ప్రయత్నించారు గాని దక్షిణాదివారు ఈ ఉద్యమాన్ని సఫలం కానీయలేదు. కొత్త ప్రెసిడెంట్ ట్రూమన్ దక్షిణాదివాడే. ఒకప్పుడు దక్షిణాది రూజ్‌వెల్టు పార్టీ అంతా అవతలి పార్టీతో కలిసేటట్లు వుండినది. రూజ్‌వెల్టు ఇంకి, అంతట ఈ ట్రూమను ఉపాధ్యక్షుడుగాచేసి, తన సాంఘిక పురోభివృద్ధి కార్యక్రమంలో హడావిడి తగ్గించుకుని, దక్షిణాది వ్యవతిరేకతను సంతృప్తిపరచాడు.

ఈట్రూమన్ కొక మంచిపేరున్నది. సర్కార్ వ్యయంలోని దుబారాలను అనేకం ఈతడు కనిపెట్టి రూజ్‌వెల్టుకుచెప్పి, వాటిని రూపుమాపించాడు. కాని రూజ్‌వెల్టువలెనే సాంఘిక భద్రతకొరకై, పేద

(కొంద 8 వ పేజీలో)

శ్రీ త్యాగరాజు

నాటక ప్రదర్శనము.

శ్రీమతి

బెంగుళూరు నాగరత్నంగారి

సాన్నిధ్యమున

నెల్లూరు మ్యూజిక్ అకెడమి

సహాయార్థం

శ్రీ చుండూరు వెంకటరామానుజంశ్రేష్ఠిగారి

అధ్యక్షమున —



నెల్లూరులో

22-4-45 రాత్రి 10 గం. టౌన్‌హాలునందు

పాత్రోచితం:

లక్ష్మీకాంతం — కమలాదేవి (మద్రాసు) — శ్రీదేవి

కె. యం. కృష్ణమూర్తి — కాశీచెంబు — కోళంద వేలు — కేసరి

టిక్కెట్లు: రు. 10/- 5/- 3/- 1/-

కుష్టు, బొల్లి
వగైరా మేహవ్యాధులు. పెగ. వివాయువ్యాధులకు. గ్యారంటీచికిత్స. గ్యాబలాను ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు. వి. రెడ్డి & కో. (రిజిష్టర్డు) గోపాలపురం. తూర్పుగోదావరిజిల్లా.

జమీన్ రైతు చందా:

సంవత్సరానికి	5—0—0
అర్థ సంవత్సరానికి	2—12—0
విడి ప్రతి	0—1—6

7,500 నయమయినవి
టాన్‌సినాల్
TONSINOL

గొంతు కండలకు (టాన్సిల్సు)
కత్తి కోతలేని మందు
40 దినములకు రు. 9. 20 దినములకు రు. 5.
పోస్టుఖర్చులు వేరు.
టాన్‌సినాల్ అన్నిషాపుల్లో దొరకును.
టాన్‌సినాల్ లెబరేటరీ,
53, గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు.
బ్రాంచి: 2/15. వీరపెరుమాళ్‌సి. మైలాపూర్.

సుధాచంద్రిక.
"అన్ని తగలను అద్భుతముగ తగ్గించును"
అన్నిచోట్ల దొరకును.
క్షీరసముద్రం ఫార్మసీ. రాజమండ్రి.

లివర్ & స్ప్లీనువ్యాధులన్ను
గ్యారంటీగా నయముచేసే,
డా॥ జగన్నాథశతపథిగారి నొప్పడా వారి
టెక్కలి మందులు
వాడుడు వివరములకు
డా॥ శతపథి గవర్నర్‌పేట,
అరెండేలుసత్రంఎదురుగా బెజవాడ.

డిస్మైరెన్
బహిష్టులో కడుపునొప్పికి అద్భుతమగు మందు వెల 2—8—0. పోస్టేజి వేరు,
మైసూర్ ట్రేడింగ్ కంపెనీ పాలమూరు
అత్తిలిపోస్టు, పశ్చిమగోదావరి జిల్లా.

కాకర్ల కామాక్షయ్యగారి
పక్షవాత నివారిణి డిపో.
మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు)
పక్షవాతం, రుద్రవాతం, వణ్కు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. డా॥ కాకర్ల కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. ఇంతకు మించి మందు ప్రపంచములో లేదు.
8 రోజులకు ఔషధముల వెల రూ. 7—0—0. ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.
కాకర్ల వెంకటప్పయ్య,
నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,
183 కాకర్లవారివీధి, నెల్లూరు.

ప్రజల సహనశక్తికీ మితంవుంది!

—///—

ఆంధ్రదేశంలో కమ్యూనిస్టు గూండాలకు బుద్ధి గరుప బూనుకున్నారు

ఆంధ్రదేశంలో కమ్యూనిస్టుల గుండాతనం పెచ్చరిల్లి పోతున్నది. కాంగ్రెసు అహింసాతత్వంను పట్టుబడి, దెబ్బకు దెబ్బ తీయాలనే ఆలోచన కల్గియుండకపోయినా, కమ్యూనిస్టు గుండాలచే దెబ్బ గొట్టబడు ప్రజానీకం, ఉద్రేకంలో కమ్యూనిస్టు రౌడీతనాన్ని మట్టుపెట్టుటకు నడుములు బిగిస్తున్నది. ప్రజల అహింసతత్వముకు పరిమితి వుంటుంది. మించిమీరిపోతున్న కమ్యూనిస్టు గుండాతనము నెంత కాలమని సహించెదరు?

ఏలూరులో

ఏలూరులో 9 తేది రాష్ట్ర కాంగ్రెసు అసెంబ్లీ నాయకులు చంద్రమౌళి, సంజీవరెడ్డిగారలు బహిరంగసభలో ఉపన్యసిస్తుంటే, సంజీవరెడ్డిగారి ఉపన్యాసానికి అడ్డుపుల్లలువేసి, సభలో గందరగోళాలు రష్యా రాజనీతి, రష్యావిధానంలోని లోపాలను త్రైలోక్య మాపులుగూడ గుర్తిగా రష్యా ననుసరించు మన కమ్యూనిస్టులకు కంటకమైంది గాబోలు? తమకు ఆవాదం రుచించకపోవచ్చు గానీ ఒకరికు వాక్‌స్వాతంత్ర్యం వుండవద్దా?

పేటేరులో

గుంటూరుజిల్లా పేటేరులో ఆచార్య రంగాగార్ని దూషిస్తూ, ఇద్దరు కామ్రేడులు ఇల్లకప్పులెక్కి (వంతె మాతరం అల్లరులాగా) వీధిల ప్రచారకుంపటి బాకాలూద మొదలెట్టారు. పేటేరు చేనేతకార్మికులు, కాంగ్రెస్‌వాదులు, రైతులు వాదం వేసుకునేసరికి, ఆ వాదబలానికి తాళలేక లొంగిపోయారు.

కంభంపాడులో

తిరువూరు తాలూకా కంభంపాడులో హిందూ మహాసభవారి సభ జరుగుతుంటే, లాఠీలు, ఈటెలు, బరిసెలు దీసుకొని సభను చెదరగొట్టబోయిన సామ్రాజ్య శాంతిస్థాపకులు కమ్యూనిస్టులు ప్రజల డిఫెన్సు యుద్ధసన్నాహాలుచూచి బెదిరి హిట్లర్ సైన్యాలకన్నను శరవేగంతో పారిపోయారు.

కొండూరు గ్రామంలోనూ హిందూమహాసభవారి బహిరంగసభలో గోలచెయ్యబోయిన కమ్యూనిస్టులు గొల్లుమంటూ పిక్కబలం చూపారు.

కోడూరులో

దివితాలూకా కోడూరులో 6 తేది "కామ్రేడ్ వెంగమ్మ" అను నాటక ప్రదర్శనం. నాటకాన్ని ఆపించాలని నానాకూట్లు గుడిచియు విఫల మనోరథులయ్యారు కమ్యూనిస్టులు. నాటకం మంచి పట్టులో వున్న సమయంలో యనుకింకరులు అనదగు కమ్యూనిస్టు స్టార్మ్‌ట్రూప్సు పదమంది అకస్మాత్తుగా లైట్లు పగులగొట్టి, చీకట్లో రాళ్లవర్షం గురిపించారు. స్టేజి లోకిదూరి తబలా, హార్మోనియం పెట్రొమాక్సులను పగులగొట్టాము. ప్రజలు యీ ఆకస్మిక దాడినుండి తెప్పరిల్లుకొని, స్టాలిన్‌గ్రాడ్‌వద్ద రష్యా యెదురుతిరిగినట్లు ముందడుగు వేయబోయేసరికే బెర్లిన్ దాటిపోయారు (అంటే జాడలేకుండా పోయారు).

కొండూరు తిలోదకాలు.

కొండూరులో 50 మంది కమ్యూనిస్టు యువజనులు యూతలీగుకు తిలోదకాలిచ్చి, యువజన కాంగ్రెస్‌లో చేరారు. గ్రామ యువజనకాంగ్రెసుకు కాగం వెంకటేశ్వరరావుగారు అధ్యక్షులు. ఉపాధ్యక్షులు కాగం వరదారెడ్డి. కార్యదర్శి కె. గోపాలరావు. సహాయకార్యదర్శి పి. కృష్ణారెడ్డి. గ్రామంలో కిసాన్ కాంగ్రెసు విజయ నాట్యమండలివారు 'తెనుగుతల్లి' నాటకం ప్రదర్శించుటకు తీర్మానించుకున్నారు.

(మా విలేఖరుల లేఖల ఆధారం.)

—

పోగాలు పేనా

మాయింటికి సమీపములో పేనాదొరికింది. సొంతదారు గుర్తుచెప్పి పేనా తీసికోవలసింది. అల్లారెడ్డి వీరరాఘవరెడ్డి, పి.సి. రెడ్డిగారిలన.

పొగతోట (నెల్లూరు).

కాంగ్రెసు:కమ్యూనిస్టులు

డాక్టర్ సయ్యద్ మహమ్మద్

సిద్ధాంతరీత్యా కమ్యూనిస్టులు కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వముకు, ఎన్నికో బదితే పదవులకుగూడ అర్హులే. కాని ఒకే సమయంలో రెండు పార్టీలం భక్తి వారికి అసాధ్యము. యుద్ధంవల్ల కమ్యూనిస్టు పార్టీ వైఖరిని నేను అంగీకరించను.

"స్థానిక పరిస్థితుల ననుసరించి కమ్యూనిస్టులను బహిష్కరించుటకుగాని, చేర్చుకొనుటకుగాని కాంగ్రెస్ అసెంబ్లీలకు సంపూర్ణమైన హక్కువుంది.

కమ్యూనిస్టు సుభాషితములు

కోలనాల్

"జాతీయ నాయకత్వంలో రెండు ప్రత్యేకములైన స్పష్టంగా కనపడ్డాయి. 1. ఆజాద్, మొదలైన ఫాసిస్టు వ్యతిరేక ముఠా...... రెండవ ముఠా పటేల్, రాజేంద్రప్రసాద్, గాంధిజీ మొదలైనవారు"

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రథమ సమావేశం 18-9-42 డాక్టర్ అధికారి రిపోర్టు పేజి 19)

రెండో భార్య లంజ అని చెప్పటానికి "రాజుగారి మొదటి భార్య పతివ్రత" అని చెప్పటమేగా.

రెండోముఠా ఫాసిస్టు ముఠా అన్నమాటే?

•

"సామ్రాజ్యవాదం వేసే ప్రతి అడుగుకు రెండడుగులు మనం వేయాల"

అదే అధికారిరిపోర్టు 24 పేజి.

మూరిరమ్మంటే కాల్చివచ్చే బ్రిటిష్ సామ్రాజ్య రాముడికి కమ్యూనిస్టు హనుమంత సేవ

•

కార్మిక సంఘాలలోను, రైతు సంఘాలలోను పనిచేసేకామ్రేడ్సు ఒకపోరబాటును గురించి జాగ్రత్త వహించాలి. కమసంస్థలలో ఐక్యతను నిర్మించడంతో సంతృప్తిచెందటం పొరబాటనే సంగతి గుర్తించాలి"

అదే అధికారి రిపోర్టు 47 పేజిలో

చిదంబర రహస్యం బట్టబయలైంది. ప్రజాపూర్వమాల్లో ఐక్యత నిర్మిద్దాం రండర్రా అనటం అర్భాటాలే. బాబూ మీచెలిమి మాకొద్దనే వాళ్లపైదుర్భాషలు యెందుకుబాయ్? మీ పార్టీ అవసరంకొరకే ఐక్యతగాని, ప్రజాక్షేమం కొరకు ఐక్యతగాదని యింకా దాచటమెందుకు కామ్రేడ్స్?

•

రష్యా రాజనీతినిబట్టి మా పాలసీవుంటుంటుంది. దానిపల్లిలో మార్చి 14 బహిరంగసభలో కామ్రేడ్ పులుపుల శివయ్యగారి ఉపన్యాసంలో.

ఏనాటికైన సత్యమేజయం? 1942 నుండి యీ మాటలంటున్న జాతీయవాదుల నాదిపోయిటం అర్థమేగదా మరి?

—

ఇది కలా నిజమా?

కావలి ప్రాంతాధ్యక్షంలోని కల అనే శ్రీకలో ఉపాధ్యాయులకు పక్కాగ్రాంటుకు కొంచెం పైబడే మొత్తమే నష్టములకు సరిపోతున్నదని వ్రాసిపంపినా కొకరు. ఇటువంటివే మరికొన్ని ఫిర్యాదులు రాబడినవి. వీటిలో నిజంగానిత వుంటే, పరిస్థితి నష్టదాయకమైతే మంచిదని తోస్తుంది. జిల్లాబోర్డు ప్రెసిడెంట్, డి. ఇ. ఒ. దక్షిణామూర్తి నాయుడుగారున్నూ కొంచెం గమనిస్తే మంచిది.

పల్లెటూళ్లు

సర్వేపల్లి

ఈగ్రామానికి ఆసుపత్రి కావలసివైవంవత్సరమైనా అదింకా రావికారిందమేమో? ఇక్కడి దాగ్యవంతులకు అక్కరలేదుకనక, పేదవారికొరకు ఆస్పత్రికైన ఇల్లు చిక్కలేదా. ఏమిటి సంగతి? —గ్రామవాసి.

వింజమూరు

ఎప్పుడువెళ్లినా పిరోటకవనిలో వుండెనే, మాకు మరి కాన్తులు, కవల్లవారికేచెప్పుతో? —ఒకరు.

సూళ్లూరుపేట

చెంగాళమ్మ తిరునాళ్ల సందర్భంలో కలరా కనిపించగానే వెంటనే హెల్తువారు శ్రద్ధతీసి మాప్పి వేసినారు. బజారులో ఒకరావున కలరా తాకింది తెలియగనే పంచాయితీబోర్డు హెల్తువారు పేపర్లలోగాను తగినవర్యలు తీసుకుని త్వరగా కంపాను లరి కట్టివేసినారు.

•

శ్రీ ఆర్వభూమి రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన 13 వ తేదీన జాతీయ వారాంతసభ జరిగింది. ఇంటి కృష్ణారావుగారు జాతీయవార ప్రాముఖ్యాన్నిగూర్చి ఉపన్యసించారు. దీనూరు, ఆప్టీ వైదేం ఉరితీతను రద్దుపరచ వలసిందిగా తీర్మానించడమైనది.

తువ్వాచులక

దున్నపోతును మహలక్ష్మమ్మకు బలి ఇవ్వాదనగా 9 వ తేదీన గుల్ల, పండిరి పరశురామప్రీతి అయినవి.

బుగ్గ దేవాలయం

ఈదేవాలయానికి అనాదిగా యిచ్చుచుండిన అలవెన్సులను తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ నిల్పివేసింది గనక 10 సంవత్సరములుగా నిత్యనైవేద్యాలు జరగడంలేదు. గుండారెడ్డి రంగయ్యారెడ్డి, ఆసం కుప్పస్వామినాయుడు, తెన్నేటి రామానాయుడుగారలు తదితరులు ఆలయ పునరుద్ధరణనిమిత్తం శాశ్వత నిధిని సమకూరుస్తున్నారు. దాతలు తోడ్పడప్రార్థన. ఈ ఆలయం కీ. శే. బొల్లిని మునుస్వామినాయుడుగారి సహాయంచేత 1932 లో జీర్ణోద్ధరణకాబడినది.

—వల్లూరి సుబ్రహ్మణ్యం

పోస్టుమెన్ గొంగడి

• ఎక్కడున్నావే గొంగడి అంటే వేసినచోటునే అన్నట్టుంది మా పోస్టుమెన్ యూనియన్‌గొడవ. కరవుభత్యము రు 30 లు కావాలి ఆల్ ఇండియా యూనియన్ గగ్గోలుపెడుతున్న ఈసమయములో జిల్లాలోని మారుమూలలో వున్నవారందరిని సంఘములోచేర్చి కట్టుదిట్టము చేయకుండ దిగజారిపోవడము విచారకరము. రాష్ట్రమహాసభను జరిపించిన వారలలోని తారతమ్యము, అఖిలభారత మహాసభలకు వెళ్లిన ప్రతినిధులలోని ప్రతిభ పటాపంచలై పోయిందే. సంగన్నా? జిల్లాలోని ముఖ్యప్రదేశములలో సభలు పెట్టి రీఆర్గనైజ్ చేయవలదా? —పోస్టుమెన్.

చినారికట్ల

ఎవరండీ ఆయన, కాంగ్రెస్ పేరుచెబితే భగ్గుమంటాడట? ఏమొచ్చిందీ దాసాను దాసుడికి?

ఆత్మకూరు

బోర్డు ప్రాథమిక పాఠశాలోపాధ్యాయుల యూనియన్‌సర్కిలు సభ్యసమావేశం శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతన 8 వ తేదీన జరిగింది.

రాయలసీమ వైశ్య విద్యార్థులకు సహాయం

గుంటూరులోని రాయలసీమ వైశ్యవిద్యార్థులకు ప్రత్యేక హాస్టలు నిమిత్తం విరాళాలు కావలెనని డి. యల్. గంగాధరశెట్టి, బి. జి. సత్యనారాయణశెట్టి గారలు దాతలను అర్థిస్తున్నారు.

—

వెంకటగిరి రైతులమీద దావాలు

ఆస్తి, ప్రాణాలకు, నష్టం ఏర్పడేసందర్భంలోదప్ప, యితరవిధంగా రైతులు అడవిమృగాలను వేటాడ కూడదు. చెట్లు పగయిరాలుకొట్టకూడదని ఇంజెంగ్షన్ పుత్తరువు.

రాజీ భగ్నం.

వెంకటగిరి తాలూకాలో రైతులకున్నూ రాజా గారికిన్నీ జరుగుచుండిన రాజీప్రయత్నాలు భగ్న మైనవి.

19 గ్రామాలమీద దావాలు.

తకరారులోవున్న సుమారు 40 గ్రామములలో 17 తేది 14 గ్రామాలమీద, 18 తేది 3 గ్రామాల మీద మొత్తం 17 గ్రామాలమీద యిప్పటికి నెల్లూరు జిల్లా మునసబ్ కోర్టులో దావాలు దాఖలయినవి. కంచెలు రాజాగారి స్వంత ఆస్తిగానట్టి వాటియందు వారికి సంపూర్ణ హక్కులున్నవని, కంచెవుల్లరులు పెంచుటకుగాని, కొట్టయిచ్చుట పగయిరాలలో రాజా గారికి సంపూర్ణహక్కు లున్నవని, అడవి మృగము లను కొట్టకుండా, చెట్లు పగయిరాలు రైతులు తీసుక పోకుండా వుండుటలో రాజాగారికిగల హక్కులను ధృవపరుస్తూ డిక్లెర్ చేయుమని దావాలో కోరబ డెను. (దావా అర్జీలలోని విషయములు వచ్చేదఫా ప్రకటించబడును.)

ఇంజెక్షన్ పిటీషన్

దానిమీద 17 తేదిన పారపోలు, పాలెంకోట గ్రామాల విషయంలో రైతులు చెట్లుకొట్టి తీసుక పోతున్నారనీ, అడవుల్లో వేటాడేమృగాలను కాలు స్తున్నారనీ. దావా తీర్మానం అయ్యేవరకు అట్లా చేయకుండా టెంపరరీ యింజెంగ్షన్ కోర్టువారు ఇవ్వం వలసిందని యింజెక్షన్ పిటీషన్ పెట్టబడెను. ఈ పిటీషనులు 18 తేది శ్రీ కేసీగారి కోర్టులో ప్రస్తావ నకు రాబడెను. రాజాగారితరపున వేదాంతాచారిగా రును, రైతులతరపున చివుకుల మార్కొండయ్య పంతులు, వెన్నెలకంటి రాఘవయ్యవారలు హాజరైరి. రాజాగారి పక్షమున పైవిధంగా యింజెక్షన్ యివ్వ వలసినదిగా వాదించబడెను, రైతుల్ల పక్షీల్ల ఆవిధంగా చేయుటలేదని బదులుచెప్పిరి. తర్వాత కోర్టువారికోరికమేరకు ఈపిటీషన్‌తీర్మానమయ్యేవరకు పై రెండుపక్షాలు రైతులుచేయరని రైతులవకీళ్లు ఒప్పుకొనిరి. అందుమీదట యీ క్రిందివిధముగ టెంపరరీ (తాత్కాలిక) యింజెంక్షన్ యివ్వబడెను.

యింజెంక్షన్ వుత్తర్వు.

రాజాగారి తాలూకా దావాభూములలో రైతులు అడవిమృగములను వేటాడకూడదు. కాని రైతుల ఆస్తికి, ప్రాణానికి భంగకరంగావుండే సందర్భంలో ఆత్మసంరక్షణార్థం ఆట్టి మృగముల చంపవచ్చును. రాజాగారి అడవులలో చెట్లు, కొమ్మలుకొట్టకూడదు.

ఇదీ కోర్టువారి వుత్తర్వు స్వభావం.

కౌంటరకు వాయిదా

26-4-45 వ తేదికి రైతుల కౌంటరుకు వాయిదా వేయబడెను. కౌంటరుకుతర్వాత యిరుపక్షాలవాదాలు విన్నమీదట కోర్టువారు ఇంటరం యింజెక్షన్ విష యం పరిష్కరింతురు. ఆ తేది వరకు పై తాత్కాలిక వుత్తర్వు అములులోవుండును.

పై 17 గ్రామాలమీదనేగాక మరి 2 గ్రామాలమీద గూడా సబ్‌కోర్టులో దావాలు వేయబడెను. అక్కడ గూడా యింజెంగ్షన్ పిటీషన్ పెట్టబడి కోటీసులు 20 తేది (యీదినం)కి వాయిదా. తక్కిన గ్రామాల మీదగూడ త్వరలోనే దావాలు దాఖలయ్యే సూచన లున్నవి.

— వెంకటగిరి వార్తలు —

దక్కిలి చెరువు తూము పగిలిపోయి పారుదలకు ఇబ్బంది కలిగినందున 40 యకరాలు మాగాడి యెండిపోయిందని రైతులు రాజాగారికి నోటీసు యిచ్చినారట.

• • •

పెల్లూరు, శిద్దాసంల, రావూరు శిస్తును రొఖ్ఖ శిస్తుకు మార్చుమని రైతులు గూడూరు రివిన్యూ కోర్టులో దావాలు పడవేసిరి. —ఒ. వి.

—వెంకటగిరి— చిఱుతపులులు

మహానముద్రంలో గువ్వల కృష్ణయ్య తాలూకా 20 రూ. ఖరీదుచేయు మేకపోతును తే 13 : సర్పవాయమీ చెఱువుదగ్గర చంపింది. ఆదిదూది కృష్ణయ్యగారుకు ఆరిచేటప్పటికి వెళ్లి ప్రక్కనున్న జానావారిపల్లె దానాఅప్పి తాలూకా 80 రూ. ఖరీదు జేయు యెనుము దొకదాన్ని చంపింది.

10 తేది యీకసిరి నారపరెడ్డి తాలూకా ఆవు 1, 11 తేది ఆవులు 2 చంపబడినవి.

16—4—45 —పెట్లూరు గోవిందరెడ్డి.

ముఖ్యవార్తలు

చీరెకట్టిన ధీరుడు

బీహారు ప్రభుత్వ సెక్రటేరియట్ ఆఫీసులో సహాకార్యదర్శి చీరకట్టుకొని ఆఫీసుకు వెళ్ళారు. ఆదేమయ్యాఅంటే 'మరి కోనకులు దొరక్కపోయె, ఏంచేయమంటావ్' అన్నారు.

మద్రాసు ప్రభుత్వం గ్రామోద్యోగులకు కరువు భత్యాలిస్తుంది.

కే. యస్ గుప్తగారి మరణంవల్ల ఏర్పడిన కేంద్ర శాసనసభ ఖాళీస్థానముకు శ్రీ తిరుమూర్తి రామ స్వామి (కాంగ్రెసు)గారు పోటీలేకుండా యెన్నుకో బడిరి.

నాజీ యుగంధర్ ఖైదీ?

యుగంధర మంత్రి యనబడు నాజీలల పీర వేత్త పాపాపెన మిత్రసేనల హస్తగతమైనారు. ఆతడు శాంతి సూచనలేమైనా చేసెనా? అట్టి సంగ తులు చర్చించటానికి తమకధికారంలేదని మిత్ర రాజ్య కేంద్రసైనిక కార్యాలయం ప్రకటించింది.

నెల్లూరు ముచ్చట్లు

వర్తకుల కేసులు

టపూరు చిన్నబజారు వీరోతీరావుపై శనగపప్పు అధికధరకు విక్రయించారని పెట్టబడినకేసు 7 తేది ఆత్మకూరులో త్రోసివేయబడినది.

* * *

నాయుడుపేటలో ఒకవర్తకుడు చీట్లపేకలుపెట్టు కొని అమ్మలేదని ప్రాశిక్యూషన్ వుత్తర్వులయింది.

* * *

నెల్లూరు కన్యకం హాస్పిటలును ఆనుకొని యుండే సెంట్‌జోసెఫ్ హైయర్ యెలిమెంటరీ పాఠ శాలను (బాలికల) మిడిలిస్కూలుగా మార్చిరి. 4 క్లాసు మొదలు, 3 ఫారంవరకు ప్రవేశముండును.

* * *

వారం క్రిందట కోవూరు తాలూకా చౌటర్ల గ్రామంతో యెద్దు పొడవగా ఒకగొల్ల స్త్రీ చనిపో యిందట.

* * *

కస్తూరీదేవి స్కౌట్ బృందం

జాతీయస్కౌట్ సంస్థ హిందూస్థాన్-స్కౌట్ అసోసియేషన్ రాష్ట్రీ ఆర్గనైజింగ్ కమీషనర్ శ్రీ వి.యస్. రత్నసభాపతిగారిచే 14 వ తేదీన నెల్లూరు కస్తూరిదేవి బాలికోన్నత పాఠశాలలో కస్తూరిదేవి స్కౌట్ బృందం ప్రారంభోత్సవం శ్రీ గోపాలు రెడ్డిగారి అధ్యక్షతక్రింద జరిగింది.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిని (రిటైర్ కానున్న డాక్టర్ జి.యస్. అరండేల్‌గారిస్థానే) హిందూస్థాన్ స్కౌట్ అసోసియేషన్ చీఫ్ కమీషనరుగా ఎన్ను కున్నట్లు ఆసభలోనే రత్నసభాపతిగారు ప్రకటించారు.

శ్రీమతి పొణకా కనకమ్మగారి అభివందనము లతో సభసమాప్తమైనది.

• • •

ఫోర్జరీ:—రాపూరు తా॥ దుగ్గుంట రావిళ్ళ పుల్లమ నాయుడుగారిపేర, ఆత్మకూరు తా॥ కొత్తపాలెం వాస్తవ్యుడు చంద్రకృష్ణమనాయుడు నాలుగు వేలకు 14—4—43 న ప్రామిసరినోటు వ్రాసియిచ్చినట్లున్నూ ఆమొత్తం చెల్లించమని వకీలు కోదండరామయ్యగారి ద్వారా నోటీసు యిచ్చినట్లున్నూ, ఆ నోటీసు యెత్తు కొని పుల్లమనాయుడు వద్దకుపోతే కుమ్మోయ్ మొర్రో నాకు తెలియదని ఒక జాబు వ్రాసి యిచ్చినట్లు చెప్తూ కృష్ణమనాయుడు ఆ ప్రాంసరినోటునువ్రాసిన శంకర రెడ్డిమీద సబ్‌మేజిస్ట్రేటుకోర్టులో ఫోర్జరీ దావా వేశాడు. గత 10 తేది విచారణ. వకీలు కోదండ రామయ్యగారు ఎవరో ఒక వ్యక్తిని తీసుకవచ్చి శంకరరెడ్డి నోటీసు యిప్పించాడని చెప్పారు. మరి కొందరు పుల్లమనాయుడు నాకుతెలియదని చెప్పినట్లు సాక్ష్యం యిచ్చారు. కొర్కె సాక్ష్యముకు వాయిదా.

* * *

సోవియట్ వాఙ్మయంలోని పోకడలను వివ రిస్తూ, 12 వ తేదిన శ్రీ పెళ్లకూరు బాలకృష్ణారెడ్డి గారు ప్రసంగించారు. పురోగామియగు కస్తులను గ్రహించని, స్వాభావికంగా తనకు లక్ష్యయంకాగల వాతావరణంలో జౌరని రచయిత ఉత్తమంగా సృష్టించలేరని అన్నారు

* * *

యానాది హాస్టలు సహాయార్థం 14 తేది తులా భారం ప్రదర్శింపబడెను. రు 4220 లు వసూలు. స్థానం సత్యభామగూడ రు 116 లు సమర్పించింది. సాయపడ్డ కలెక్టరు వర్గిన్, లేబరు ఆఫీసరు మున్నగు వారికి ధన్యవాదాలు.

• • •

స్కూలుకు పోతున్న పెనోమ్మదే అనే 18 సం॥ బాలికను 9 తేది పట్టపగలు 11 గం॥లకు కళ్లకు గంతగట్టి బండిలోవేసుకొని జాఫ్లిలనువత్రి వక్కకు తీసుకవెళ్లి గాజులు,నమ్మలు తీసుకొన్నారని రిపోర్టు. ఇది ఏమాత్రం నిజమని నమ్మడానికిలేకుండావుంది. అంతా హంబక్‌గా కనిపిస్తుంది.

* * *

కస్తూరిదేవి బాలికల హైస్కూలు 25 తేది మూస్తారు. తిరుగా జూన్ 20 తేది తెరుస్తారు. కమిటీవారు బస్‌పెట్టేవిషయంగూడాలలోచిస్తున్నారు.

• • •

ప్రమాదం:—పొగడదొర్వు వాస్తవ్యులు చక్కా రాల వెంకటసుబ్బయ్యగారు 19 తేది ఉ॥ 6-20గం.

(కొనవ 6.వ పేజీలో)

కావలి డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

అసలు నెం. 281 రు 1944.

వాదిగారు రాజా పాసుగంటి పార్థసారథి రాయసంగారు

ప్రతివాదులు 1 గడిమెర్ల కోదండరామయ్య 3 అకుమళ్ళ గోసయ్య వురఫ్ పిచ్చయ్య 5 యద్దన పూడి చంద్రమన్న 9 తూములూరు రామయ్య

యీ నెంబరున వాదిగారు నారశింహాపురం క్షేత్రి యం జోడిబాకీకిగాను దావావేశియున్నారు. మీకు నోటీసుకుగాను 4-5-45 దికి వాయిదా వేశియున్నారు. వాయిదారోజు పగలు 10 ఘంటలకు కోర్టుకు హాజ రయి మీకు ఆక్షేపణలున్న తెలుపుకోవలెను.

హంగోలు కృష్ణారావుగారు, వాది వకీలు.

ఏజంట్లు కావలెను

ది నేషనల్ సిరామిక్సు లిమిటెడ్ (నెల్లూరు) వారి అందమైన పింగాణీ కప్పులు, సాసర్లు, టీ సెట్లు, జాడీలు, బొమ్మలు, మొదలగు వస్తువులను అమ్ముటకు సమర్థులగు ఏజంట్లు కావాలెను.

—మేనేజింగ్ డైరెక్టర్.



నెల్లూరు వినాయకలో తర్వాతఫిలిం న్యూథియేటర్స్‌వారి అద్భుత చిత్రము.

వాపస్



1.4.0 0.12.0 0.10.0 0.6.0 0.4.0

త్వరలో: మహారథి కర్ణ



మీరు ఇంకను ఉబ్బసమున్న యెడల "శీఘ్రంగా నయమగును" "తప్పక తగ్గించును" అనేకమాయ మందుల ప్రకటనలవలన ఏల మోసపోయెదరు?

"శ్వాస-హరి"నే ఉబ్బస నివారణకు రాక్షసి నిర్ణయిస్తారు. ఇదికేవలం పైపై లక్షణాల పైనే కాక మూలకారణంపైనే పనిచేసే సక్రమమైన చికిత్స. మొట్టమొదటి మోతాదు తగిలేటప్పటికి, గొంతుకలోని గుఱక, ఊపిరి ఆడకపోవటం మాయమవుతుంది. మీరు నిశ్చలంగా నిద్రిస్తారు; బాగా తిని అరిగించుకుంటారు. క్రమంగా పోయిన ఆరోగ్యం కుదుటబడుతుంది. ఈలోగా మీ ఊపిరి తిత్తులకు మంచిబలం కలుగును. ఉబ్బసరోగము నిన్ను పూర్తిగా విడిచిపెట్టిపోవును.

3.6.12 ఔన్సుల సీసాలు. రు 3—6—0, రు. 5-12-0, రు. 10 ల ఖరీదుకు మంచి కెమిస్టు లందరివద్ద దొరుకును.

మద్రాసు స్టాకిస్టులు:—


మెసర్సు: అప్పా & కో. నైనాబజారురోడ్డు,

,, శ్రీ క్రిష్ణన్ బ్రదర్సు, తంబుచెట్టివీధి.

,, అమృత రత్నాకర ఫార్మసి. గోవిందప్పనాయక్‌వీధి.

తయారుచేసేవారు:

డాక్టర్ పురోహిత్ ఫార్మసీ, కొల్హాపూర్.



PUROHIT SHWAS-HARI

మూలవ్యాధి

మూలవ్యాధులు, భగందరాలు, బూటీలు ఎంతకాలాన్నుంచివున్నా, ఏ పరిస్థితులలో వున్నా, ఆపరేషనులేకనే త్వరలో నెమ్మది చేయబడును.

డాక్టర్: ధనంజయనాయుడు, శింగరంవారివీధి - నెల్లూరు.

జమీన్ రైతు

20—4—45 :: శుక్రవారం

"వస్త్రమో, రామచంద్రా!"

మానం కాపాడుకోటానికి వస్త్రం తలదాచుకొనుటకు ఇల్లు, జీవించటానికి ఆహారం.... ఏదివున్నా లేకపోయినా, మానవ జీవితము గడుపుట కీమూడు ముఖ్యమైన కనీసావసరములు. అన్నింటితోపాటు, ముఖ్యమైన ఈ మూడు వస్తువులకుగూడ దేశంలో విపరీతమైన కరువు ప్రాప్తించిందీనాడు.

యూరోప్ యుద్ధం ప్రారంభంతో ఉంచెత్తిన గుడ్డల కరువు సమస్య, జపాన్ యుద్ధ ప్రవేశంతో విషమించటం ప్రారంభించి, ఈనాడు ఉగ్రరూపం దాల్చింది. విదేశాలనుండి యేటేటా వచ్చు 25 కోట్ల రూపాయల వెలగల గుడ్డల దిగుమతి ఆంటుకాపటంతో, గుడ్డల విషయంలో దేశం స్వయంపోషకంకావలసివచ్చింది. ఈస్వయంపోషకావసరమును ప్రభుత్వం గుర్తించియూ, ఆ విషయమై యేమైనా చర్యతీసుకున్నదాఖలంటే, చెప్పదగినంత, చేయవలసినంత యీ మార్గమున ప్రభుత్వం చేయలేదనియే అనవలసియుంటుంది.

మానరక్షణకు గూడ గుడ్డలు దొరక్క మానవతులు ఆత్మహత్య చేసుకొనుచుండ, శవములు కప్పటానికి నాసిరకం గుడ్డ గూడ దొరక్క జనం అల్లాడుచుండ. "వస్త్రమో రామచంద్రా!" యని బంకూరా వీధులలో వేలమంది గగ్గోలుపెట్టుచుండ, అదే విధంగా దేశమంతటా వస్త్రములకై ప్రజలు వాపోవుచుండ వస్త్రసమస్యా పరిష్కారంవల్ల ప్రభుత్వ నిర్లక్ష్యమును నిరసింపకుండ యే నాగరిక మానవుండుండగలడు?

ఐతే కేవలం నిరసనలు, నిందా గర్భితవాక్యములు మాత్రమే గుడ్డల దేకూర్పజాలవుగదా? ప్రభుత్వాన్ని, ప్రజలనుగూడ విధ్యుక్త ధర్మ నిర్వహణకు మేల్కొల్పుట అవసరం.

మనదేశం మిల్లులకోగాని, చేమగ్గములవల్లగాని మొత్తంమీద గత సంవత్సరమందు 680 కోట్ల గజాలగుడ్డ మాత్రమే వుత్పత్తయింది. అది మన ప్రజల అవసరాలకే చాలదనుట నిర్వివాదము. విదేశాలనుండి దిగుమతి లేకగాని, ఆదికోత్పత్తి లేకమైనగాని.లేదని తెలిసియు ఆగుడ్డలో వింటే సైన్యముకు 80 కోట్ల గజాలు తీసుకొనుచేగాక 'తనకుమాలిన ధర్మ'మన్నట్లు పరమానసంభికులు, మన ప్రభురేణ్యులు (!) మధ్య ప్రాచ్య దేశాలు, చైనాలకుగూడ, యిటు మన ప్రజలు గుడ్డలకై అల్లాడుచున్నను పరకుచేయక 60 కోట్ల గజముల గుడ్డను ఎగుమతి చేశారు. ప్రజల శ్రేయమును ఆసించి ప్రజలకు బాధ్యత వహించు ప్రభుత్వమనేదేవుంటే, యిట్టి అన్యాయము జరిగెడిదేనా?

నేషనల్ ప్లానింగ్ కమిటీవారు తలకు 20గజాలగుడ్డ అవసరమని అంచనా వేశారు ఆదిగూడ లేకుంటా, టెక్స్టైల్ కమిషనర్ వెల్లోడిగారు మనిషికి 12 గజాలగుడ్డ చేకూర్పనిస్థితిలోనే లేరినాము! గుడ్డల వుత్పత్తి అధికముగానిదే ఈ గుడ్డలకరువుసమస్య పరిష్కరింపబడజాలదుగదా?

దేశీయ మిల్లుల ఉత్పత్తిని పెంచుటకు అవకాశాలున్నాయి. మిల్లులు పనిచేయుట కవసరమగు బొగ్గు సరిగంగా సప్లయిచేసి, వరిపై వున్నులు విధించునపుడు యంత్రాల అరుగుదల ఖర్చు గణించురో, తామానికి గడించగలమని మిల్లుయజమానులంటున్నారు. ఆదిజరిగిననాడు నెలకు మూడువారాలు నూలుదొరక్క మగ్గాలమూలవేసి కాల్చొనవలసివచ్చిన చేనేత కార్మికులకు గూడ, నూలు సప్లయి అధికమై, చేతినిండాపని లభించి మొత్తంమీద 880 కోట్ల గజములగుడ్డ దేశంలో ఉత్పత్తికాగలదు. అంచులో మిలిటరీ అవసరాలకు ప్రభుత్వం 80 కోట్ల గజాలు తీసుకున్నా, మనిషికి 20 గజాలు లభించగలవు. కాన ప్రభుత్వం (1) వెన్వెంటనే గుడ్డలవుత్పత్తి నధికంచేయుటకు పూనుకోవాలి. (2) విదేశాలకు ఎగుమతులను నిషేధించాలి. (3) ఉన్నగుడ్డను సత్రమముగా రేషనింగువద్ధతిన ప్రజలకు లభించేటట్లు చేయాలి.

అంతేగాని, ఉత్పత్తినధికం చేయకుండానే విదేశాలకు, మిలిటరీకి గుడ్డతీసుకొని, 20 కోట్ల మందికిగూడ ఏమూలకు చాలని ఆ మిగిలినదాన్ని రేషన్ప్రకారంగానీ, మరేపద్ధతిసగానీ పంచటానికి గుడ్డలకరువు సమస్య పరిష్కారమేగాజాలదు.

గుడ్డల విషయంలో దేశీయ స్వయంపోషకత్వము పునాదులువేయటం యుద్ధానంతర బ్రిటిష్ వ్యాపారానికి నష్టం. కాబట్టి యీ విషయంలో నేటి ప్రభువరేణ్యులు కుంటిసాకులు, కల్లబొల్లి కబుర్లుచెప్తూ కాలక్షేపంచేయవచ్చు.యుద్ధానంతరం వస్తువులకొనుగోలు రాయబారవర్గం సర్ అక్బర్ హైదరీ నాయకత్వమున బ్రిటనుకు వెళ్ళివచ్చింది. హైదరీపుణ్యాన యుద్ధానంతరంగూడ మన కు బ్రిటిష్వారి గుడ్డలే పాత్రప్తంగావచ్చు అంతేగానీ, మనదేశీయవరిశ్రమలకు ఈనాటి ప్రభువుంప్రోత్సాహం దెప్పుకోదగినంత లభించదు; లభించబోదు.

కాన యీ దేశీయ సమస్యాపరిష్కారముకు ప్రజలే ముందంజవేయవలెనని కోరుచున్నాము.

"క్షమదాదినన్నాళ్లు కరవులే లేవాయె. కమదాదపోగానే కరవులే ప్రాప్తించె" ననుపాటను స్మరించుకుంటూ, ఇంటింటా రాట్నలక్ష్మిని వెలయించి, ఎవరి గుడ్డలను వారు తయారుచేసుకొను స్వావలంబన కార్యక్రమమునకు, తద్వారా దేశీయ స్వయంపోషకత్వముకు దారితీయుచూ, ప్రపంచ మార్కెట్లపై ఆధారపడుటను తగ్గించుట ద్వారా, జాతీయ స్వాతంత్ర్య సంపాదనకు కాంతియుత మార్గమున పురోగమించుటం గాక యని ఆశించుచున్నాము.

మనిషికొకమాట

పుట్టినప్పటినుండి చిన్నవాళ్ళు పోషిస్తారు. వివాహమైన తరువాత భర్తభరిస్తాడు. తరువాత తనయులు పోషిస్తారు. ఇంకా స్త్రీకి గలిగే కొరతేమిటి? అనే వక్ర కొందరిలో పుట్టకపోదు. జ్ఞానయుతులైన మానవులలో, అందులో, పావన భారతాంబగర్భజనులలో స్త్రీ పురుషుల మధ్యనున్న భేదాలు బాహ్యంగానూ, మానసికంగానూ చిరస్థాపితములై స్త్రీజాతిని సర్వనిరతములా చిన్నచూపుచూడటం పరిపాటైపోయింది. స్త్రీ జీవితపర్యంతమూ ఎవరో ఒకరి అధిపత్యంక్రింద అణగిమణగి వుండాలి అనతలో పురుషుల స్వార్థపరత్వమంతా ఇమిడివుంది. కన్నకడుపులో పడుటను పీడ. కన్నంతు ఆస్తిహక్కు గలిగించకపోవటం విచారించదగినయైన విషయం.

వారసత్వపు హక్కు లేనందువల్లనే వరకట్నపుగోల యెక్కువైంది. భర్తల అనాదరణకు అత్తల యాధిక్యతకు మూలకారణం అదే. ఆర్థిక స్వాతంత్ర్యమంటే స్త్రీ దుర్వినియోగం చేస్తుంది. అనుటంకాలు సముచితమైనవికావు. పురుషులలో త్రాగుడుకై, జూదానికై, వేశ్యలకై ఎంతో ద్రవ్యము పాడుచేయువారెందరులేరు? అట్టివారి హక్కులు తొలగిస్తున్నారా? వివేకసంపన్నులగు సోదరీ సోదరులకు ఓపేశించి శాసనసభలో హిందూస్త్రీల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడు రావ్ కమిటీవారి బిల్లు సభలవరకు ప్రవేశపెట్టించకల్గిన బాధ్యత ఎంతైనా వుంది. —శ్రీమతి వొప్పలపూడి అనసూయ

ఆంధ్ర మహిళ:

నాగపూర్లో చర్చిల్!

— * —

"జనవరి 26న తేదీన మీరు ధ్వజారోహణం చేసినా ఏం కాలేజికి రాలేకో వలి దండ్రుల సంతకాలతో సంజాయిషీ పంపాలి. చేయంతే వచ్చేయేడు మిమ్మల్ని కాలేజిలో చేర్చుకోను" అని దొంగలు ఇద్దరి అధ్యక్షులకు నోటీసు పంపారు. రెండు మాసాల అనంతరం నాగపూర్ కాలేజి ప్రిన్సిపాల్ చర్చిల్ విద్యార్థులకు నోటీసు యిచ్చాడు.

భారత స్వాతంత్ర్యం విషయమై ప్రథాని చర్చిల్కు తలదిన్నైన దొరే చర్చిల్ అనవచ్చు!

లోకాభిరామాయణం

వార్తా స్వాతంత్ర్యం. ఇది కొత్తమాట. ఇంత వరకు మనల్ని ఆంటిపెట్టినమాట పత్రికా స్వాతంత్ర్యం. రెంటివిషయంలోనూ ఆందోళనకు మూలమైన హేతువు ఒకటే. ప్రధానంగా ఇది అధికార్లకు వార్తాసంచాలకులకు (పత్రికానిర్వాహకులకు) మధ్య రాగల సంఘర్షణయొక్క చర్చ.

అధికారిమాటే ఆణుమాటై, అతనిని వల్లెత్తుమాట అనలేని స్థితిలో స్వతంత్ర వార్తా, పత్రికా ప్రకటనలు సాధ్యంకావు. అట్టి వాతావరణంలోని స్వాతంత్ర్యం నేతిబీరకాయలోని నేయివంటిది. అమెరికన్ ఎడిటర్లు కొందరు అనేక దేశాలు తిరిగివచ్చి ఇటీవల ఢిల్లీలో దీని విషయమై ప్రసంగిస్తూ, మిత్రమండలికి చెందిన రాజ్యాలన్నీ వార్తాసంచాలక స్వేచ్ఛను స్వావలంబనంచేపేటందుకు అంగీకరించినవని అన్నారు. ఈ సందర్భంలో సోవియట్ రష్యా సైతం ఇందుకు సుముఖంగా వుండడం వారిని ఆనందపరవశుల జేసిందట. ఏమది? దీనికి పూర్వ వృత్తాంతం కద్దు.

ఈ వార్తా సంచాలక స్వాతంత్ర్యాన్ని గూర్చి (అమెరికా అసోసియేటెడ్ప్రెస్ డైరెక్టర్) కెంట్ కూపర్ మొదట ప్రచురించిన ఒక వ్యాసరాజంలో ఇట్లన్నారు. "మన పద్ధతిలో రష్యాలో ఎన్నడూ పత్రికా, వార్తా స్వాతంత్ర్యంలేదు" దీనికి బదులు 'మీ పద్ధతిలో, మాదేశంలో ఎందుకుంటుంది? మా పద్ధతిలోనే మాదేశంలో వున్నది.' అని యస్. లాల్డైస్కీ war and working class ('యుద్ధం: కార్మికవర్గం') పత్రికలో వ్రాశాడు. (ఈ జవాబు పూర్తిపాఠం ఇండో-సోవియట్ జర్నల్ 22 మార్చి. '45 లో వున్నది.)

లాల్డైస్కీ వివేచించిన రష్యా ప్రత్యేకపద్ధతి ఏమిటిది? ఏమీలేదు. అమెరికాలో బడావ్యాపారులు ఇంగ్లండులో చర్చిల్లు, బీవర్బ్రూక్లు చాలాభాగం పత్రికలను, వార్తాసంస్థలను కంట్రోల్చేస్తారు. ఈ దేశాలలో నిజంగా అధికారం వీరిదే. ఎప్పుడైనా లేబర్ పార్టీతో అధికారంకూ స్తవంచుకుంటారు. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో. ఇన్నిపార్టీలున్నవిగనక, అధికారంలో ఎవరున్నప్పటికీ, తదితర పక్షముల విమర్శలకు గురిఅవుతారు. రష్యాలో ఒకటేపార్టీ వుండేది. ప్రజల సామాజిక, సైద్ధాంతిక అభ్యున్నతి కొరకై నడిపే పత్రికల విషయంలో అన్నిదేశాలలో ఇంచుమించు వుండే స్వాతంత్ర్యం ఒకటే. దేశం తీరుమదట్టి, జనాభిప్రాయాన్నిబట్టి, తర, తమ భేదములు వుంటూవుంటవి తకరార్ వచ్చేది రాజకీయంగానే. ప్రభుత్వంలోవున్న పార్టీని రష్యాలో రాజకీయంగా విమర్శించడమంటే, దేశద్రోహంతో సమానం. ఇట్టిమైతరి నబదా. దేసబదా? సందర్భానుసారంగా సమాధానం వస్తుంది.

సాధారణంగా మతంవలెనే పార్టీకూడా గట్టిపడేటప్పటికి మెదడు గుడిబండవలె ఏర్పడవచ్చును. పార్టీనియంతల లేక నిర్వాహకుల చాకచక్యంచేత ఈ అవాంతరంతప్పిపోవచ్చును. రష్యాలోతప్ప ఒక పార్టీ వుండడంకాదు; అటకపార్టీ గద్దకట్టిపోయి. ఆశయంలో ఏకాభిప్రాయం వుండికూడా పద్ధతిలో కొత్త భిన్నత్వం కన్పించేసరికి, వారికిక 'పైకుంఠంలో స్థానంస్థిరమని రూఢిగా వెల్లడయితే, ఇక అపార్టీ నియంతృత్వంవల్ల తాత్కాలికంగా దానికి మూలకారణమైన విప్లవోత్సాహం ఫలితంగా అశేషంగా మేలు జరిగినప్పటికీ, ఉత్తరోత్తర కీడు తప్పదు. ప్రపంచానికి మార్గదర్శకావడం అటుంచి, లోకంలోని అన్నిపార్టీలలో తనూ ఒకపార్టీక్రింద తయారై కూర్చుంటే, దీని విజన్యరూపం ఎవరికీ తెలియదు. తన నెలవుదప్పిన ఈపార్టీకి పాతమిత్రులు శత్రులవుతారు. అతి విచిత్రవ్యక్తులు, వ్యక్తి సముదాయాలు మిత్రకోటిలో చేరుతారు.

అందుచేత రష్యాలో పత్రికా, వార్తా స్వాతంత్ర్యం పరిపాలకపక్షం (పార్టీ) లోని అంతరంగిక పత్రికా స్వామ్యంపై ఆధారపడివుంటుంది.

అమెరికాలో స్వాతంత్ర్యాన్ని పత్రికలు, వార్తాసంస్థలు దుర్వినియోగం చేసినవని లాల్డైస్కీ అంటున్నాడు. నిజమే అమాట. ఈసంగతి ఆప్టన్ సింక్లేర్ విరచిత బ్రాస్చెక్ Brass Check చదివితే తెలుస్తుంది.

అస్లే రష్యాలో అధికారం దుర్వినియోగమైన సంగతి పిషర్సదగుండి చెబుతాడు.

అమెరికా పత్రికలు సదుద్దేశం, రష్యా అధికార్లు చిత్తశుద్ధి నేర్చుకుంటే తగాదాలేదు. మనలోఎల్లా ఇచ్చే లక్ష ధర్మోపన్యాసాలకన్నా, అమెరికా పత్రికలు రష్యా అధికార్లు ఒకర్నొకరు తిట్టుకునేకన్నా తమ హృదయములను పరివర్తించుకునే ప్రయత్నం చేసుకోవడం మంచిది.

రష్యా ఎట్టకేలకు పల్కింది. మనసంగతి కొస్త మనసుకు తెచ్చుకుంటున్నది. ఇండియా ఇంకా బ్రిటిష్ అధీనరాజ్యంగానే వున్నదట. క్రిప్స్ ప్రతిపాదనలకు అనేకపక్షములు అనేకరీతుల వైఖరులను ప్రదర్శించినవట. అయితే పారిశ్రామికంగా ఇండియా రాజకీయదాస్యం తొలగనిదే దేశంయొక్క ఆర్థిక అభ్యున్నతి చేకూరదనికూడా గుర్తింపదమైనది. (చూ. 'యుద్ధం: కార్మికవర్గం' పత్రికలో వ్యాసం 'హిందూ' 12-4-45 లో పునఃప్రకటితం)

ఈపర్యాయం ఇంకా కొస్త గట్టిగా రష్యనులు మాట్లాడగలరని విశ్వసిస్తున్నాము ఇప్పటికింతవరకు చెప్పినందుకు నిందా పంపరాదు. పైనవలె స్పష్టంగా ప్రకటించడానికి లేదనుకోండి, అయినా, అనేమాట ఒక్కరవ విగ్గరగా అంటేగాని నాద్యంగావుండదు.

ఓరే, నల్లవాడా, విన్నిక్కడికి తరుముకొచ్చిన నీ విధిని దూరుకుంటావా? తెల్లవాని అన్యాయపు రాజ్యంకోసం చావడానికి వచ్చావా?- అని పి. యమ్. అనే ఒక అమెరికా పత్రికలో 'నల్లవానిగోడు' అనే శీర్షికతో కోర్పి క్లిల్లాంకు ఒక గీతం రచించాడు.

మధ్య ప్రాచ్యంలో, సౌకర్యాలులేని, మన సైనికులేమనుకుంటున్నారోగదా? వారి హృదంతరాళం కవనంగరితే, ఏమని వినిపిస్తుందో మనకు?

రాకిరి సమస్తం నల్లవాండ్లది. ఖండ ఖండాంతరాలలో ఇదే ఆదారం. కాని వారికీనాటికింకా బ్రతుకు హాయి దొరకలేదు. రైటానరలిల్ శాస్త్రిగారి హెచ్చరికలు, అమెరికా రచయిత్రి పెర్ల్బక్ ఉద్బోధలు పెడచెవినిబెట్టి, స్మట్స్తత్వమే తమమతంగా శ్వేతజాతులు ఎంచినవా, శ్యామవర్ణులకు శ్వేతజాతులకు మారణయుద్ధం తప్పదు, గాలివాటును శ్వేతజాతులు గమనింప గల్గుదురనే ఆశాలేశం ఇంకా లేకపోలేదు.

కామ్రేడ్ వెంకి!

—//—

ఈపేరుచెబితే, ఎవరికి భయమున్నా లేకపోయినా, సంయుక్తరాష్ట్రాల గవర్నర్ సర్ మారిస్ హాలెట్కు మాత్రం భయమే! లక్నో విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి అయినా జోషి అభ్యల తిరస్కరించి 1942 పోరాటంలో దూకాడు. విశ్వవిద్యాలయ ప్రాంతంలో లాఠీదెబ్బలు, కాల్పులకుగూడ గురియై చేతిమీద, తలమీద గాయాలతగిలాయి! ఫిబ్రవరి 26 వరకు అనుభవించిన జైలుభోగం ఫలితంగా 33 పౌన్ల బూకంబిగ్గి, ఏమోరియా అను వంటివ్యాధిని సంపాదించాడు!

విడుదలౌతుండగనే, జైలుగేటువద్దనే బహిష్కరణ ఉత్తరువు 72 గంటలలో యు. పి. వదలమని పంపాడు హాలెట్. కామ్రేడ్ వెంకి అంటే కల్గిన భయమే దీనికి కారణం.

—FORUM

ఆచార్యుని తలచి నిప్పులో చేయిపెడితే కాలదా?

మంత్రివర్గాలు

కాంగ్రెసువారు మంత్రిపదవులు స్వీకరించాలా? వద్దా? అనేది అఖిలభారతసమస్య ఐపోయింది. అసలు ఏది వచ్చినా బ్రహ్మాండంగా ముందు మన మద్రాసుకే వస్తుంది. సరిహద్దు కాంగ్రెసు మంత్రాంగం ఏర్పడకముందే శివషణ్ముగంపట్టణం జరిగింది. ఆల ఖాన్‌సాహెబ్ మంత్రివర్గమేర్పరచాడనేసరికి మనవారు చంకలెగురవేయటమే మొదలెట్టారు. దినపత్రికలనిండా యీ సమస్యమీద వాద ప్రతివాదాలే.

ఈ సమయంలో మంత్రాంగ నిర్మాణోత్సాహుల ముందు "పార్లమెంటరీ కార్యక్రమాన్నే మరచిపోవాలనుకుంటా" నన్న గాంధీజీ హెచ్చరికను 'కాంగ్రెస్ వర్కింగు కమిటీ సభ్యులు జైల్లో వున్నంతకాలం మంత్రివర్గసమస్యను ఆలోచనలోనికే రానీయ'నన్న కార్యసంఘ సభ్యులు శ్రీ గోవిందవల్లభపంతుగారి ప్రకటనతో జోడించి ప్రదర్శించటం మా విశ్వాసధర్మం. ఈసారి ఒక్కటిగా ఆంధ్రనాయకులు గిరి, కాశేశ్వరరావు, చంద్రమౌళిగార లంతా పంతుగారివలెనే హెచ్చరించటం గొప్పవిశేషం. కాక "ఆచార్యునితలచి నిప్పులో చేయిపెడితే కాలదా?"

వ్యవసాయాదాయాలపన్ను

ముందేమోచేస్తామని 'అరచేతిలో వైకుంఠం చూపుతూ' బొక్కసంనింపుకోవటం అడ్వయిజర్లకు అభ్యాసమైపోయింది. వ్యవసాయాదాయాలపన్ను విధానమును అసమగ్ర స్వరూపంలో, జంకు గొంకులతో ప్రవేశపెట్టి బొక్కసాలనింపుకేగాని, సన్న రైతులకు మేలుచేకూర్చటం సున్నయింది, ప్రభుత్వం ముందెపుడో సన్నరైతులను పన్నులభారమునుండి తప్పిస్తామన్న ప్రకటనలోని మాటెటుపోయిందో. అడ్వయిజర్ స్టాతీగారు ఆమాటే వదలివేసి 'యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమములకు 150 కోట్లు కావాలి. ఆనాడు జరుగనున్న పనులువింటే, రొట్టెలు గొడతారు ఈనాడు మమ్ము నిందించినవారే,అంటారు.

మీ త్రిశంకుస్వర్గం మాకక్కరలేదు. మధ్యపేద నిర్మూలనవల్ల వచ్చుకోట్లకొద్దీ రూపాయలు దుర్వినియోగం చాలకనాయిది అనటం అసమంజసంగాదు.

ఈయనకు తోడియ్యారు కామ్రేడ్ భయ్యాలు. 250 రూ. పై ఆదాయంగల రైతులందరిమీద పన్ను ప్రారంభించాలన్నారు. ఐస్త్రీవ్యాపారులకు 2000 రూపాయలు వచ్చినా ఆదాయపువన్ను లేకపోవటమేమి? పల్లెటూరిరైతులకు 250 రూపాయిలువస్తేనే (రెండు పుట్లు పండితేచాలు) పన్ను వెయ్యటమేమి? ఇదేనా కామ్రేడుల రైతుసేవ?

వ్యవసాయ శిస్తు విధానాన్నేమార్చి న్యాయమగు ఒక కనీసపరిమితికి తక్కువాదాయం వచ్చువారిని పన్నుభారంనుండి తొలగించగల్గితేనే దీని కామోదించగలంగాని. యీ అకటా వికటపు పనులను హర్షింపజాలం?

ఈసందర్భంలో ప్రభుత్వపు తొందరపాటు పేర్కొనటమూ అధర్మంగాదు. అన్నప్రకారం మే 21 వరకైనా ప్రజాభిప్రాయంకొరకు వేచియుండక (బిల్లు చట్టమైనట్లుగనే) అపుడే అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సుకమీషనర్ నియామకంగూడ జరిగిపోయింది ఇదేమిన్యాయమండీ? ప్రజాభిప్రాయము అంటే నిర్లక్ష్యతాసూచకమేనాయిది?

వారు అడ్వయిజర్లు! ప్రజాప్రతినిధులు కారుగదా!

వ్యవసాయ బ్యాంకు

"అప్పిచ్చువాడు వైద్యుడు............లేనియూర కొరకుము సుమతీ" అన్నారు.

బ్యాంకులు పుట్టకముందు మాటఇది. అంతేగాని. అదే యీనాటికీ న్యాయమని తలంచటం కేవలం కాలవాహిని నెరుగకేదుటే. ఆరోజుల్లో వడ్డీవ్యాపారం జరిగినచెల్లాడున్నా, యీనాడు గ్రామాదులలో వడ్డీవ్యాపారం చోకదూస్తే గుండె నీరైపోతుంది.

కాబూలీ వడ్డీల విపేరించుమా పేరుకు కావనమైందెగానీ, దేశాల్లో రూపాయికి రూపాయలవడ్డీ పెరిగే కాబూలీవడ్డీ వ్యాపారం సమసిపోయింది?

విమర్శా తరంగాలు

ఇది ఐస్త్రీలమాట. ఇక పల్లెటూళ్లలో "అసలుకన్న వడ్డీముద్దు" అనుకుంటూ వడ్డీవ్యాపార ధోరణిను వవించు షాహుకార్ల ప్రాబల్యం యెంతగనో పెచ్చరిల్లిపోతున్నది. ఈ షాహుకారీ దోపిడినుండి రైతులను, పల్లెటూరి జనమును రక్షించేనాదుడు లేడా అని ప్రభుత్వాన్ని నిగ్గదీసి అడగవలసివచ్చింది.

కేంద్ర శాసనసభలో బ్యాంకింగు బిల్లుపై జరిగిన దీర్ఘచర్చలో రైతుప్రతినిధి ఆచార్య రంగా "ప్రయివేటు ఆసామీల అప్పుల వ్యాపారమును నిషేధించాలని, వ్యవసాయదారులకు అప్పులిచ్చే అఖిలభారత వ్యవసాయబ్యాంకు, రాష్ట్ర, జిల్లాలలో దానిశాఖలు ఏర్పడాలని, అనాడుగాని రైతులకు బుణబాధలపీడ వదలదని" హెచ్చరించటం ఎంతో సమయోచితముగవుంది.

వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వమే దీర్ఘకాల వాయిదాలపై, తక్కువవడ్డీమీద రైతులకు విరివిగా అప్పులీయాలని ఆంధ్ర రైతుద్యమం ఆందోళనచేస్తూనే వున్నది. "తక్కావీ అప్పులిస్తున్నామంటున్నారు. గ్రోమోర్‌ఫుడ్ స్కీముక్రింద ఆసామికి 50 రూపాయల చొప్పున అప్పులిస్తున్నాంగదా అంటారు పెత్తందార్లు"కాని యీ విధంగా వీరు అప్పులిస్తున్న మొత్తాన్ని రైతుల సంఖ్యతో పోల్చిచూస్తే అది 'సముద్రంలో కాకిరెట్ట' గాక మరేమౌతుందో! భూమి తనఖా బ్యాంకులున్నాయన్నమాటేగాని అవి బహుళ వ్యాప్తంగాలేదు. రైతుల అవసరాలను సంపూర్ణంగా తీర్చగల సామర్థ్యమునుగల్గి లేవవలసియే యుండును.

వైస్రాయిగా రావటంతోనే వేవెల్ ప్రభువు రైతాంగంతో సన్నిహితత్వం నెలకొల్పుటకు గడంగినట్లు, నాల్గు పల్లెటూళ్ల తిరిగాడు పటాటోపంగా! కోటలుదాటే మాటలతో రైతుల కడుపునిండుతుందా? చేతలు కావాలి. కాన యిప్పట్టున ప్రభుత్వం అసెంబ్లీలో రంగాగారు చేసినహితవును పాటించి వ్యవసాయ బ్యాంకుల స్థాపనకు పూనుకోవటం అత్యవసరమని కోరుచున్నాం.

~ చిటపటాలు ~

దక్షిణాఫ్రికాలో తోకచుక్క రాలింది. ఎవరికో మూడిందనుకున్నారు. (అంతా హిట్లర్‌కే అనుకున్నారు)

కాని ఈ వార్త పొక్కిన రెండో రోజుకే రూజ్‌వెల్టు మరణించారు.

•

"సరిహద్దు రాష్ట్రంలో లంచాల మాన్పించుటకు కాంగ్రెస్ మంత్రివర్గం కఠినచర్యలుతీసుకుంటుంది." డా.ఖాన్‌సాహెబు. వెంటవెంటనే పదిమందిని జైలుకుపంపి లంచాల రోగం కుదిర్చేపుందు డాక్టర్‌గారి వద్ద వుందిగా! కుదిర్చ శీఘ్రం.

•

ఆరోగ్యంక్షీణించిపోతున్న రాష్ట్రపతి ఆజాద్‌ను (ముస్లిం) అలక్ష్యంచేయకుండా అధికార్లు విడుదలచేయాలి. పంజాబ్ ముస్లింలీగ్ అసెంబ్లీ ఉపనాయకుడు మజ్నాఫర్ అలీఖాన్.పన్నాళ్లకీ అన్నాటపేర్రిమ. ఐనా ఆజాద్‌ను మహమ్మదీయుడుగ గుర్తిస్తే జిన్నా ఒప్పుకుంటాడా? విజర్ హయ్యత్‌ను కాంగ్రెసే కుట్రకు ఆయన తలయూపడేమో! మజ్నాఫర్‌జీ!

•

గాంధి (జన్మదినోత్సవ) అభినందన సంచి అమ్మగా వచ్చిన 24 వేల రూపాయల లాభం గాంధిజీకి సమర్పించారు.

ఓస్! ఇదెంత? ఒక్క రావ్‌బహదూర్ వార్ ఫండంత అని దప్పరిస్తారేమో!

•

"జిన్నా విశ్రాంతి తీసుకుంటారు" రాజకీయ పరిభాషలో "కాలం కలిసిరానప్పుడు విరమించుకోవటం" అంటారు దీన్నేనా?



"ఆగునాటీ గాలి! సాగునాలోకాలు!
రాజుగామనమెంచి రైతుజూడకపోతే
దేశాలు తలలెత్తునా?
దాస్యపుస్ పాశాలుతాపీడునా?"
అను శిష్యుడు తెట్టెపల్లి గీర్వాణము ఆసెంబ్లీ వేదికనుండి వినిపించిన రైతు నాయకుడు
శ్రీ ఆచార్యరంగా

ఆంధ్రరైతాంగ విద్యాలయం ఏప్రిల్ 27 వ తేది ప్రారంభం

—•—

ఆంధ్రరైతాంగ విద్యాలయము ఏప్రియల్ 15 వ తేదీన ప్రారంభమవునుండని లోగడ ప్రకటించాము. కాని ప్రిన్సిపాలుగారు ఆచార్య రంగాగారు 20 వ తేది వరకు ఢిల్లీనుండి రావడానికి వీలుపడుగదని వ్రాసినందునను, ప్రారంభోత్సవ సభాధ్యక్షత వహింప కోరబడిన శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు (రాష్ట్ర కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు) కూడను 27 వ తేదీ వరకు తీరుబడి కాదని తెలిపినందునను, యితర కారణాలవల్లనూ విద్యాలయమును యీనెల 27.వ తేదీన ప్రారంభముచేయుటకు నిశ్చయించాము. ఆంధ్రరాష్ట్రములోని రైతు, యువజన, విద్యార్థి, మహిళా కాంగ్రెసులు, కాంగ్రెస్ అసెంబ్లీలు యీ మార్పును గమనించి, యీపున్న వ్యవధిలో యింకా హెచ్చుమంది విద్యార్థులను పంప ప్రయత్నించగోరుచాను. విద్యాలయానికి రాదలచుకొని యింతవరకు దరఖాస్తులు పంపనివారు 20 తేదీలోగా దరఖాస్తులు, దానితోపాటు అడ్వాన్సుక్రింద రు 10—0—0 లు పంపగోరుతాను. ఇదివరకు దరఖాస్తులు పంపినవారు విద్యాలయము తేదిమార్పును గమనించ గోర్తాను, విద్యార్థులంతా 27 వ తేది ఉదయము లోపల సిద్ధపడి వేచియుండవలెను. ఆంధ్రదేశములోని యువకులంతా యీ అవకాశాన్ని వినియోగించుకుంటారని ఆశిస్తున్నాను.

—సన్నపనేని వెంకటసుబ్బయ్య,
ప్రధానకార్యదర్శి,
ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం (రిజిష్టర్డు).

స్వీకారం

ఆంధ్ర విద్యార్థి ఉద్యమం

వి. యల్. సుందరరావు.

తొలిపలుకు: ఉంది రామమూర్తి.

ఇండియన్ నేషనల్ థియేటర్, బొమ్మ.

80 పేజీలు. వెల 12 అణాలు.

ఆంధ్రదేశములో విద్యార్థి ఉద్యమ అభివృద్ధి, విద్యార్థి ఉద్యమంలో సమస్యలన్నిటిను తెల్పిన దీనికలు జాతీయవిద్యార్థి ఉద్యమ విజృంభణ మొదలగు విషయాలపై సమగ్రంగా విద్యార్థిరంగంలో పనిచేస్తున్న సుందరరావుగారు వ్రాసిన యీపుస్తకం అందరూ చదువదగినది.

ఆంధ్ర యువజనోద్యమం

వెల 4 అణాలు.

ఇదీ శ్రీ సుందరరావు (రాష్ట్రయువజన కాంగ్రెస్ అధ్యక్షులు) గారు వ్రాసిందే. 30 పేజీలు. జాతీయ విప్లవోద్యమంలో యువజనుల బాధ్యతలు, 12 అనంతరం జాతీయోద్యమంలో యువకుల పాత్ర, యువజన కాంగ్రెస్ ఆవశ్యకత, అఖిలభారత యువజనంగా మున్నగు విషయాలు యీచిన్న పుస్తకంలో చర్చించబడ్డాయి. ఇదీ పైచోటనే దొరుకును.

కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు, మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకము నగు ఈ వాసనద్రవ్యమును వాడి.కొని మీరును మీ సహవాసులను ఆనందము నొందుడు.

నూతన సౌగసులయందు అసమాన ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేరుమాలుపై చల్లుకొనినచో చుట్టు ప్రక్కలనెల్ల ఘుమ ఘుమ మనోహర వాసనను వెదజల్లును.

శుభ్రమైన అత్యుత్తమమైన సబ్బులు.

Sole Agents: Anglo-Indian Drug & Chemical Co., BOMBAY 2.

1. సిద్ధమకరధ్వజ మాత్రలు:— బలహీనత, క్షయ మొ॥ వాటికి 40 మా. రు. 15-0-0
2. వసంతకుసుమాకరం మాత్రలు:— మధుమేహము, అతిమూత్రము మొ॥ వాటికి 60 మా. రూ. 15-0-0.
3. ఆనందసుధ:— సమస్తవ్యాధులకు 8 ఔ॥ రు. 3-0-0.
4. పూర్ణచంద్రోదయం మాత్రలు:— బలహీనతకు వీర్యవృద్ధికి 40 మా రు 10-0-0.
5. క్షీరసుధ:—క్షీరసమస్తవ్యాధులకు 60 మా రు. 4-0-0.
6. ఆరోగ్యసుధ:— సమస్తమేహవ్యాధులకు 60 మా. రు. 4-0-0.
మావద్ద యింకను 250 రకములమందులు. మా గ్రంథములను ఉచితముగా పంపుదుము. డాక్టర్
శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు, రాజమండ్రి. (M.S.M.Ry.)

నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. కావలె ఆర్డరు యిస్తే వెంటనే చేసి యివ్వబడును.

ఘోషాయి చిట్కా.
బ్రహ్మాండమైన కుష్ఠువులు, పడములు, కురుపులు, పంకచెరిడి. పథ్యములేని దివ్యౌషధి మందుతో 40 రో. పూర్తి నివారణ. 3 పూటల మందువలన సుగుణము లేనివారికి రు 1000 బహుమతి. నిరుపేదలకు నాచెంతనుండి సేవించువారికి మందు ఉచితం. వారం మందు రు 5/-
మల్లవరపు రామమూర్తి.
మహిమలూరు (పోస్టు.) ఆత్మకూరుతాలూకా నెల్లూరు జిల్లా.

పాడి పేటస్టోర్సు ★
నూతనవస్త్రాలయం
(సౌందర్యమహల్ ప్రక్కన)
— ట్రంకురోడ్డు - నెల్లూరు.—
మావద్ద అన్నిరకములు పట్టు, నూలు, చీరలు, పంచలు, రవికలు, యితర రకములు సరసమైనధరలకు లభించును.
తమరాకకు యెదురుచూచు: మీమిత్రుడు,
కె. వెంగయ్య శెట్టి

3 గడియారాలు యినాం
5 సం॥ గ్యారంటీ.

రు 3-10-0 లకు 2 రెండు సీసాలు పువ్వులు తెలోతైలం తీసుకొనువారికి ఒక నికెల్ కేసు రిస్టువాచ్, ఒక టార్చిలైటు. ఒక ఫౌంటెన్ పెన్. ఒక సేఫిటీ రేజర్. ఒక సబ్బు, ఒకచిన్న పెడిల్ లాకెట్టు, ఒక బటన్. 4 బేబి గుడ్డలు. ఒక పేనాకత్తి, ఒక కత్తెర, ఒక ఉంగరం. 240 చిత్రాలు, లేక ఒక పాకెట్టువాచ్, అన్నికలిసి 250 సామానులు యినాముగా యిస్తున్నాము. పోస్టేజి 14 అ.
Paragon Watch Co (Z. R.)
P. B. No. 11419, Calcutta.

పక్షవాతమునకు-
PARALYSIS CURE (Regd)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది. ఆవ్యాధి బాధనుండి మిమ్ములను విముక్తులజేస్తుంది. దిగులు పడవనవసరంలేదు. వారం మందు రు 7-0-0.
డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

ఈశ్వర్స్
రత్నపురుష లేహ్యం
బలము,యౌవనముకు
(అన్నిషాపులలోను)

గర్భ నిరోధిని
స్త్రీలకు యిటుమీదట గర్భంరాకుండా అపుటకు 1 సంవత్సరముకు రూ. 5 లు. 2, 3. సంవత్సరములకు రూ 10 లు. శాశ్వతంగా రాకుండుటకు రు 25 లు వి. పి. 0-12-0 జవాబుకు కవరు పంపవలెను.

నపుంసక తైలం
అంగము చిన్నదై నరముల బలహీనతగలిగి సంభోగ సౌఖ్య మనుభవించలేనివారికి, తిరిగి యథాప్రకారము ఆగుటకు గ్యారంటీ. బాల్యమున ముష్టిమైథున దోషమున్నవారికి అమృతంవలె గుణమిచ్చును. 1 సీసా రు 10 వి. పి 12 అ.
ఇందులో మందిది, అనగ నేపాళదేశపు కస్తూరి, అంబరు, హేమం కలిసిన తైలం రు 25 వి. పి. 0-12-0 ల ఆర్డరిచ్చువారు పైకం ముందుగా పంపవలెను.
డాక్టర్, రత్నం అండ్ సన్సు మెడికల్‌హాల్, 252 వి. మలకపేట హైదరాబాదు, (దక్కన్)

కనుపర్తిపాడు

శ్రీ నల్లంరెడ్డి పుల్లారెడ్డిగారి అధ్యక్షతన 12 వ తేదిన కాశీయువాకం 6 వ రోజు మహోత్సవం జయప్రదంగా జరిగింది. 15 జరిల ఎడ్లబండిలో గాండివటం ఊరేగించారు. శ్రీయుతులు వెన్నెలకంటి రాఘవయ్య, మన్నేపల్లి హనుమంతరావు, ముత్తరాజు గోపాలరావు, బండి శౌరి గారలు సభలో మాట్లాడిరి.

మెట్ట మాగాణి యేలం

నెల్లూరు డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

G. O. S. 148 of 27

వాది. 3. పోగోటి అన్నయ్య. మైనరు గార్డియన్ తల్లి సర్వమ్మ

ప్రతివాది. 10. పోగోటి కుమారఅన్నయ్య సాకిన్ వెంకటగిరి టవున్.

యీ నెంబరు డిక్రీ బాకీగాను ప్రతివాది తాలూకు యీ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని అస్తి చేయించి యేలమునకు తేబడియున్నది. సదరు యేలం తే 7-5-45 దికి వాయిదా వేయబడియున్నది కాబట్టి కొనుగోలు చేయదలచినవారు ఆ రోజు సా॥ 5 గం॥కు హాజరై కొనుగోలు చేయవచ్చును.

షెడ్యూలు:నెల్లూరుడి.డి. యిలాకా వెంకటగిరిసబ్ రిజిష్టరులోచేరిన వెంకటగిరి తాలూకా యిస్కపల్లిగ్రామమునకు హద్దులు: తూర్పు కైలాస నారీశ్వర స్వామివారి ఇనాంభూమి. దక్షిణం రాపూరు జ్ఞానమ్మ ఇనాంభూమి. పడమర ధర్మారాజులవారి ఇనాం భూమి. ఉత్తరం ధర్మరాజులవారిఇనాం. ఈహద్దులలోని యిస్కపల్లి అగ్రహారం మెట్టమాగాణి సుమారు 120 యకరములలో సగం భూమియ 60-0 సెంట్లు. సర్కారు పాట రు 500-0-0.

నెల్లూరు 9—4—45 } యం. వరహాచారి, వాది అడ్వకేటు.

గుంటుపల్లి పంచాయితీకోర్టు

నెం 8/1943.

వాది: మంచికంటి వెంకటసుబ్బయ్య

ప్రతివాదులు: 1. బొల్లగూడూరు శేషయ్య, 2. ఆ మాల కొండారెడ్డియుడు. వాది మీపై వేయబడిన ప్రోనోటు బాకీ దావాకుగాను వాయిదా 10-5-45 తేది ఆయి యున్నది. వాయిదాకు హాజరయి ఆక్షేపణలున్న చెప్పుకోవలెను. —ప్రెసిడెంటు.

కావలి డిస్ట్రిక్టుమునసబుకోర్టులో

స్మాలు నె 218/44

వాది. భవనాశి చలమయ్య

ప్రతివాదులు. 1. షేక్ ఖాజాసాహెబు 2. ఆ ఫరీదుసాహెబు

యీ నెంబరున వాది ప్రతివాదుల మీద ప్రోనోటునుబట్టి దావాచేసినందుకు మీకు నోటీసు నిమిత్తం తే 26-4-45 దికి వాయిదా వేసియున్నారు. గనుక ఆదినము 10 గంటలకు మీకు ఆక్షేపణయున్న తెలుపుకొనవలయును

యం. రామస్వామిఅయ్యర్, వాది ప్లీడరు.

నెల్లూరు ముచ్చట్లు

(3-వ పేజి తరువాయి)

లప్పుడు నెల్లూరు సౌతుస్టేషనువద్ద స్థాపించబడిన బండి తాకుడుతో క్రిందపడి చనిపోయెను. రెముడువల్లనండి కట్టుతెలియక ప్రమాదం జరిగివుంటుంది. వయస్సు 70. మంచివారు, పరోపకారులు. వీరిపూర్వం 25 సం. నాడు గ్రంథాలయ స్థాపన చేసినవారిలో వీరొకరు. వీరికుటుంబానికి మా సానుభూతి.

• • •

బఫూనులో శేషచద్దెగోడు మడుపుచ్చి యిత్రనై వున్నవి.

చర్చిల్‌తాతా! ఎంతసల్లవాళ్లమైనా మేమూగూడా రెండుగాళ్ళ మానవులమేగదా!

• • •

స్టోనుహౌసుపేట ఖిడికిస్కూలు వార్షికోత్సవం రేబాల లక్ష్మయ్యగారి అధ్యక్షాన 16 తేది విజయవంతంగా జరిగింది.

• • •

కాగొల్లపాడులో శ్రీరామనవమి సందర్భములో 22 తేది రాత్రి రాజమండ్రి పుష్పం నోచరీమణులచే భరతనాట్యం జరుపబడుచు. ఆ సందర్భంలోనే బాలకవి నారపరెడ్డిగారిని గూడా సన్మానించుదు

* * *

కనిగిరి పాద్షాసాహెబ్ శిక్షమీద జిల్లాకోర్టులో 14 తేది అప్పీలు దాఖలయింది. జామీను పిటీషను పెట్టగా 18 తేది తోసివేసిరి. పాద్షాసాహెబ్‌మీద మార్కాపురులో మరొకకేసు పెండింగులో వున్నదట.

* * *

నెల్లూరు హరిజన హాస్టలు విద్యార్థినులకు ఉగాదినాడు చిన్నవరపు రామిరెడ్డిగారు విందులోజనముపెట్టి. రు 55 లు విలువగల వస్తువుల దానము చేసిరి, వారికి కృతజ్ఞులము.

విద్యార్థినులకు లాంతర్లులేక చదువుకొనుటకు యిబ్బందిగా నున్నది. బజారులో దొరుకుటలేదు. ఉదారహృదయు లెవరైనా సాయపడుదురుగాక.

—అల్లాడి అన్నపూర్ణమ్మ.

హాస్టళ్లు, మేకల ధరల కంట్రోలు

నెల్లూరుజిల్లాలో హాస్టళ్లు, మేకల ధరలను ఇండియా డిఫెన్సు చట్టం క్రింద జిల్లా కలెక్టర్ కంట్రోలుచేసినారు. కురిచేడు, దర్శి, పొదిలి, కనిగిరి, పామూరు, కందుకూరు, చుండి, ఉదయగిరి ఆత్మకూరు, సంగం, కలువాయి, పొదలకూరు, రాపూరు, వెంకటగిరి, సింగరాయకొండ, కావలి, నెల్లూరు, గూడూరు, నాయుడుపేట యీ ప్రదేశములు ప్రాథమికకేంద్రములుగ నిర్ణయింపబడినవి. ఇచట సజీవములను 100 పౌనుల తూకము రు. 32 వంతున అమ్మవలెను. ఇతర ప్రదేశములలో అమ్మినపుడు, ఆ ప్రదేశమునకు దగ్గిరవుండు ప్రయిమరి కేంద్రానికి జీవములను తీసుకొనిపోవుటకు అగు ఖర్చులను పై రేటులో మినహాయించుకొనవలెను.

ఈ ఉత్తర్వును ఉల్లంగించినవారు 3 సం॥ వరకు శిక్షకు లేక జరిమానాకు లేక రెంటికి పాత్రులు. ఈ ఉత్తర్వు 6-4-45 తేది నుండి అమలులోకి వచ్చినది.

స్వదేశీస్టోర్సు రామకృష్ణమిల్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు
అందరి సమపాలుము కొరకు అన్ని వస్త్రములు అందరి కందుబాటులో నుండులాగున యేర్పాటుచేసినాము. విలువగల వస్త్రములకు మా సన్నుకమును గమనించండి.
రాయవరపు శంకరయ్య & సన్సు
ప్రొప్రయిటర్సు

స్థాపితం 1918. నెం. 2523.
కో ఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు లిమిటెడ్ - నెల్లూరు
9—4—45 నుండి వడ్డీరేటు జాస్తిచేశారు.
ఈహెడ్డాఫీసు, కావలి బ్రాంచిఆఫీసులోను, క్రిందివిధంగా డిపాజిట్లు తీసికొనబడును.
1. కరెంటు అకౌంటు: రు 50 లతో ప్రారంభించి దినసరినిల్వపై వడ్డీ సం॥నకు ½% (రు 0-8-0.)
2. సేవింగ్సు: రు 5 లతో ప్రారంభించి దినసరి నిల్వ పై సం॥కు 2% వడ్డీ.
3. ప్రావిడెంటు డిపాజిటు: డబ్బు నిలవజేసికొనే కొత్త పద్ధతి 3½% కాంపౌండు వడ్డీ. పిల్లల చదువులకు, వృద్ధాప్యంలో రక్షణకుక్రొత్త మార్గం. లెక్క 1 రూ. తోనే ప్రారంభం.
4. ఫిక్సుడు డిపాజిట్లు: 6 మాసాల నుండి 3 సం॥ముల కాలపరిమితికి 1½% నుండి 3% వడ్డీరేటివ్వబడును.
అన్నిరకాల బ్యాంకింగు వ్యవహారములు నడుపబడును. జిల్లాలోని సహకారసంస్థలకు పెట్టుబడిపెట్టుసంస్థ యిది. ప్రభుత్వ ఋణపత్రములు, వ్యక్తుల డిపాజిటుమొత్తముల హామీపై వ్యక్తులకుగూడ ఋణములొసగబడును.
వివరాలకు: కార్యదర్శి, లేక కావలి బ్రాంచిమేనేజరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)
పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిళ్లా పాపయ్యా పాత్రుడు అండ్ బ్రదర్,
11. దక్షిణమాడవీధి, మైలాపూరు, మదరాసు.
కుంభకోణము బ్రాంచి: 7. సారంగపాణికోవిల, తూర్పువీధి.
తిరుచినాపల్లి బ్రాంచి: 15, పుగళియవిన్నెపీధి, తెప్పకుళం. P. O.
అన్ని మందుల షాపులలోను దొరకును.

తొలకరు లెప్పుడు?

13-4-45 నుండి 5-5-45 లోపల.

—మొదలి రామకృష్ణ సిద్ధాన్తి,
హోరావిలాస్, నెల్లూరు.

శ్రీ పార్థివ సంవత్సర శుద్ధ ౧ శుక్రవారం 13-4-45 మొదలు 5-5-45 వి లోగా శుక్రోదయ, గురువక్ర నివృత్తి, కుజ చలనాది యోగములవలన తొలకరి వానలు గొప్పగనో, కొద్దిగనో, ప్రారంభమగునని తోచుచున్నది.

* * *

శ్రీ సిద్ధాన్తిగారు పంపిన పై విషయం మాకు 11 తేదిన చేరింది. కాని పొరపాటువల్ల దీన్ని 13 తేది పత్రికలోనే ప్రచురించలేకపోయినాము. శ్రీ సిద్ధాన్తిగారి జోస్యం ప్రకారం 13 తేది నెల్లూరులో మేఘాడంబ్రమ్ము 14 నుదయమే తొలకరించింది గూడా. —సంపాదకుడు జ॥రై॥

వైద్యం

స్వాస్థ్యవృత్తము

పులుగుండ్ల నరసింహశాస్త్రిగారు
ఆయుర్వేదాచార్య.

శ్రుతులు మొదలు సుమతిశతకంబు వరకును
బరగు భారతీయ వాఙ్మయంబు
తెలుపుచుండు వేట లెల్లంబుగా హిత
హితములైన ధర్మగతుల మనకు.

జన దేహరతీ ప్రైక వలంబుగా
నవతరించినట్టి యార్షవైద్య
మనుదినంబు జనుల కాచరణీయంబు
లైన విధులఁ జెప్ప నతిశయముగ.

ఎల్లవారొనర్తు రెల్లకార్యంబుల
నాత్మసుఖముగోరి; యా సుఖంబు
ధర్మనిష్ఠలేక దక్కదు, కాన నా
ధర్మమాచరింప దగు సుధీ.

• • • (సశేషము)

స్ఫోటకానికి మందు

1.	కాకరాకు పసరు	2 చెంచాలు
2.	చిట్టాముదం లేక వంటాముదం	1 చెంచా
3.	పసుపుపొడి	1 పలం
4.	ఉప్పు (నూరినది)	1 పలం

ఈ నాలుగు వస్తువులు కలిపి జ్వరం వచ్చిన వెంటనే ఒక మోతాదు (Dose) క్రింద యివ్వవలెను. ఏ కారణంచేతనైనా మందు వాంతి అయి పోయినప్పుడు మాత్రం ఆరోజుగాకుండా మరురోజు మళ్లీ ఒక మోతాదు యివ్వవలెను. అంతేగాని మొదటి దఫా యిచ్చినమందు,లోపల నిల్చిన యెడల మళ్లీ యివ్వవలసిన అవసరంలేదు.

ఇది పెద్దవాళ్లకు యివ్వతగిన పరిమాణము. చిన్నవాళ్లకు, పిల్లలకు, వారివారి స్థితిగతులనుబట్టి మార్చుకోవచ్చును.

ఏజ్వరమోనని సందేహించి యీ మందు వాడరేమో? యితర జ్వరమైనను యిబ్బందిలేదు. గనుక జ్వరమువచ్చిన వెంటనే యిస్తే స్ఫోటకం ఏమాత్రం పోయదు. —నెల్లూరు వెంకటాద్రినాయుడు
జమీన్‌రైతు - నెల్లూరు.

విజయనగరం

ఉత్తర విశాల కరువుబాధితులకు చేయవలసిన సహాయాన్ని గురించి, ఆం. రా. విద్యార్థి కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ ఏ.యస్. ఆర్. కృష్ణ, దరపూరి వీరయ్యగారలు ౫ వ తేదీన స్థానిక యువజనులతో చర్చించినారు. చర్చ అయిన తర్వాత వారు కరువు ప్రాంతాలను చూచేటందుకు వెళ్లారు.

పాలకొండ

ఇక్కడ విద్యార్థికాంగ్రెస్ స్థాపనకు ఏర్పాటులు జరిగినవి. శ్రీకాకుళంనుండి 7 వ తేదిన ఇక్కడకు వచ్చిన ఏ. యస్. ఆర్. కృష్ణ, దరపూరి వీరయ్యగారలు శ్రీ సి. యస్. అప్పారావు, లింగం నారాయణరావుగార్లతో తాలూకాలో విద్యార్థి యువజన కాంగ్రెస్ సంఘాల ఏర్పాటునుగూర్చి సంప్రదించినారు. వీరయ్యగారు యువజనకాంగ్రెస్‌నాయకుడు.

ఇండియాలో అమెరికా!

టెన్నెస్సీ లోయ (అమెరికా) ప్రాజెక్టు ప్రపంచంలోకే పేరందిన పెద్ద ప్రాజెక్టు. దీని క్రింద లక్షల యకరాల బీడుభూమి సస్యశ్యామలమైంది.

ఈ టెన్నెసీలోయ ప్రాజెక్టు, దాని క్రింద సాగు భూములు, పంటలు అంతా సినిమా తీశారు. ఈచిత్రం 13 తేది నుండి కరాచి లాహూ, బొంబాయి, ఢిల్లీ, కలకత్తా మున్నగు యితర పట్టణాలలో త్వరలోను ప్రదర్శింతురు.
(U.S.O.W.I.)

ఈ ప్రాజెక్టు పద్ధతిమీదనే పోలవరంవద్ద గోదావరి ప్రాజెక్టు నిర్మించుటకు మద్రాస్ ప్రభుత్వం పూనుకుంది. టెన్నెస్సీ లోయకు చూచిరా పంపిన యింజనీరు తిరిగివచ్చాడు. గూడానట.

గుంటూరు

ఈ తాలూకా కాంగ్రెస్ సమితి 5 వ తేదీన కూడి భావికార్యక్రమం నిర్ణయించుకున్నది. ఆఫీసు గుంటూరు బ్రాడీపేటలోనే వుంటుంది. ఈ సమావేశానంతరం వాశిరెడ్డి వెంకయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. చిమ్మట నాగేశ్వరరావు గారి రైతుకాంగ్రెసు బుర్రకథ అనంతరం, వంటూరి మధుసూదనరావు, గూడూరి సీతారామయ్య వి. కృష్ణమూర్తి, ఏ. బుచ్చయ్యగారలు కాంగ్రెస్ ఆశయాలను ప్రకటిస్తూ ఉపన్యసించారు.

మేకా కోటిరెడ్డిగారి అభివందనములతో సభ ముగిసినది.

ఇడుపులపాడు

విద్యాప్రోత్సాహక సంఘ సభలు 7 వ తేది మొదలు 10 వ తేదీ వరకు జయప్రదంగా జరిగినవి. ఈ గ్రామంలో మూడు స్కూళ్ళు, పూనూరు, పంకాయలపాడు, యర్రంవారిపాలెం, లతిపూడి, నాగండ్ల, ఆంకిరెడ్డి, కూచిపాలెం, దగ్గుపాడుస్కూళ్లు ఆటల పోటీలలో పాల్గొన్నవి. ఉత్తీర్ణులగు 110 మందికి బహుమతులిస్తారు. విద్యాపరిషత్ తృతీయ వార్షికోత్సవం 10 వ తేదీని కె. సత్యనారాయణాచారి గారి అధ్యక్షతన జరిగింది. బి. వెంకయ్య, జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి గార్లు సభలో మాట్లాడిరి.

తెనాలి

గుంటూరుజిల్లా విద్యార్థికాంగ్రెస్‌ప్రచారకులు 7 వ తేదీన ఇక్కడ సమావేశమై భావి కార్యక్రమం నిర్ణయించుకున్నారు. కె. వి. సుబ్బయ్యగారు సభాధ్యక్షత వహించిరి. కోగంటి వెంకట్రామయ్యగారు సభికులందరికీ స్వాగతమిచ్చారు. తాలూకా కాంగ్రెస్ పెద్దలైన సన్నపనేని వెంకట్రావు, రామనేని నారాయణ, మహమ్మద్ ఇస్మాయిల్‌సాహెబ్, పేర్ని సుబ్బారావుగారలు సభకువచ్చిరి. సేవవిలో విద్యార్థుల కర్తవ్యాన్ని వారు ఉద్బోధించారు. అకాల మరణం పొందిన కొత్రపాటి సుబ్బారావుగారి కుటుంబానికి సానుభూతిని ప్రకటించడమైంది.

ఆదివెలమ సంఘం - నెల్లూరు

పై సంఘ అభివృద్ధికొరకు చాలమంది దాతలు క్రిందివట్టీ ప్రకారం విరాళాలనత్తుమని తెలవిచ్చియున్నారు.

శ్రీ వల్లటూరు వెంకయ్యనాయుడు	రు. 216
,, సోమరాజుపల్లె రాఘవులునాయుడు	200
,, రాయసం రామానాయుడు	200
,, కలిమిలి వెంకట్రమణయ్య	116
,, పెమపల్లి రామకృష్ణయ్య	50
,, కొడవలూరు రాఘవులునాయుడు	50
,, ఈదూరు పిచ్చయ్యనాయుడు	య 0 75 ట్లు.

కాని యింతవరకు ఒక్కరూ వసూలుచేయలేదు. సంఘం చాల బలహీన స్థితిలోవున్నది. విద్యార్థులకు జీతాలిస్తామని చెప్పాము. పెళ్లి కట్నాలున్నూ స్కాలర్‌షిప్పులున్నూ కొంతవరకు ఆ జీతాల కాడుకొన్నవి. కాని ఆ బాలురకు మాట తప్పి సక్రమంగా పూర్తిగా జీతాలివ్వవలసిన బాధ్యత సంఘంపైన నున్నది. కావున మాటయిచ్చిన దాతలు కృపయుంచి వెంటనే తమ విరాళములు యిప్పించవలసినదిగా ప్రార్థించుచున్నాము.

—తూపిలి పార్థసారథి, కార్యదర్శి

శ్రీ కస్తూరీదేవి విద్యాలయ కమిటీవారి

ఇండ్ల స్థలముల యాలం

24—4—1945 తేదీన

శ్రీ కస్తూరీదేవి విద్యాలయ కమిటీవారి తాబాహా, నెల్లూరు గ్రామం వె 85 వ పట్టాదాఖలా కొరుమాగాణి C. A. S. NO. 263-1 లో య 2.36 ట్లుకో హద్దులుట్లు T. P. 60/44-45 లేవుట్ (ప్లాను) దాఖలా 8, 9, 12, 13, 14, 15, 18, 19, 20, 21, 22 వెరసి 11 ప్లాట్లను 24-4-45 తేది సా॥ 4 గంటలకు జిల్లాకోఆపరేటివ్‌బ్యాంకు భవనములో సదరుకమిటీ సెక్రటరినగు నావల్ల పబ్లికు యాలంద్వారా విక్రయించబడును, కొనుగోలుచేయదలచినవారు యాలంలో పాటపెట్టకముందే సర్వ సంబంధములైన నావల్లగాని, జమీన్‌రైతుఆఫీసులో నెల్లూరు వెంకట్రామానాయుడువల్లగాని తెలుసుకోవచ్చును. భూమినిగూడా ముందుగా చూచుకొనవలెను.

యాలం షరత్తులు.

1. నివేశనములు పైనవుదహరించిన (Layout) లేవుట్ (ప్లాను) దాఖలా విభజించి యాలంప్రకారం ప్లాట్లుగా యాలంవేయబడును.

2. పాటపెట్టదలచుకొన్నవారు యాలం అధికారినగు నావద్ద ముందుగా రు 250/ లు డిపాజిట్టుచేసి తర్వాత యాలంలో పాటపెట్టవలెను.

3. ఎక్కువపాటలో తీర్మానింపబడిన పాటదారు యాలం మొత్తంలో నాల్గవవంతు వెంటనే నావద్ద చెల్లించవలెను.

4. సదరు డిపాజిటున్నూ సదరు నాలుగవవంతు మొత్తమున్నూగాక కొరవ మొత్తం పూర్తిగా యాలంతేది మొదలు ముప్పైదినములలోపల నెల్లూరు సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకిలో సదరు విద్యాలయకమిటి కరెంటుఅకౌంటుకో జమకట్టవలెను. అట్లా చెల్లించినవెంటనే కొనుగోలు ఆస్తిని స్వాధీనముచేయబడును.

5. సదరుప్రకారం యాలంమొత్తం పూర్తిగా చెల్లించినవెంటనే కొనుగోలుదారు ఖర్చుతో నావల్ల క్రమమైన విక్రయపత్రంవ్రాసి రిజిస్టరుచేసియివ్వబడును.

6. పైప్రకారం నాల్గవవంతు చెల్లించనియెడల డిపాజిటుమొత్తం రు 250/- యున్నూ ఫర్ఫిట్ (forfeit) కాబడును మరిన్నీ సదరుఆస్థిని వెంటనే తిరుగా మేము యాలంవేయుటకు అధికారమున్నది.

తక్కిన మూడువంతులు పూర్తిగా చెల్లించనియెడల సదరు డిపాజిటున్నూ, సదరు నాల్గోవంతున్నూగూడా ఫర్ఫిట్ (forfeit) కాబడును. మరిన్నీ సదరుఆస్థిని తిరుగా మేము యాలం వేయుటకు మాకు అధికారమున్నది.

7. ఏ ప్లాటుగాని, లేక ప్లాట్లుగాని యాలంప్రారంభానికి ముందుగాని, యాలం ప్రారంభించినతర్వాత కడపటిపాట అంగీకరించక ముందుగాని, సదరు యాలమును నిలుపుదలచేయుటకున్నూ, పాట తెగగొట్టుటకు మరియేకవాయిదా నిర్ణయించుటకున్నూ నాకు సర్వాధికారమున్నది.

8. డిపాజిట్లు చెల్లించియుండి, యాలంలో కొనుగోలు చేయనివారియొక్క డిపాజిట్లుయాలం పాటలు పూర్తికాగానే వాపసుచేయబడును.

నెల్లూరు, 19—4—45.

రేబాల దశరథరామరెడ్డి,
సెక్రటరి.

నావి 11 ప్లాట్లుగూడా

సదరు ప్రదేశంలో పడమరప్రక్క ఆనుకొనియుండే (Lay Out = ప్లాను) నాతాలూకా 11 ప్లాట్లుగూడా ఆదినం వేలంద్వారా విక్రయించబడును. వివరములు నావల్ల తెలుసుకోవచ్చును.

రేబాల పట్టాభిరామరెడ్డి.

భూమియొక్క వివరములు

యీప్రదేశము కోర్టులకున్నూ, కాలేజీకిన్నీ, కలెక్టరాఫీసుకున్నూ, సౌతుస్టేషను, బస్సుహాల్టులకున్నూ సమీపముగా వున్నది. మంచిగాలి, మంచినీళ్లు, చుట్టుప్రక్కల మంచి పరిసరములు కలిగియున్నది. రైల్వేపెద్దస్టేషను మరి సౌతుస్టేషనుకు పోవురోడ్డు యీ స్థలములకు తూర్పు ప్రక్కన ఆనుకొనిపోవుచున్నది. కావున యీస్థలములు అన్నివిధలా సౌకర్యము కలిగి వున్నది కావున యిండ్లు కట్టుకోదలచినవారు గమనించుదురుగాక యని ప్రార్థన.

300 అంకణాల స్థలం విక్రయం

నెల్లూరు, వి. ఆర్. కాలేజీకి తూర్పున, రైలురోడ్డుకు పడమరప్రక్క, సౌతు స్టేషనుకు ఉత్తరంగావుండే నా తాలూకు య 0-50 ట్లు,అనగా షుమారు 300 అంకణాల స్థలము ధోకుగా విక్రయించబడును. వివరములు నావల్ల తెలుసుకోవచ్చును.

నెల్లూరు వెంకటాద్రినాయుడు
జమీన్‌రైతు-నెల్లూరు.



చిత్తూరు నాగయ్య లేఖ

ప్రజలు, ముఖ్యంగా తెలుగువార్వారిప్పుడు సహృదయ సానుభూతులు నా అభివృద్ధి కెంతగానో తోడ్పడినవనే సత్యమును నా జీవితంలో నేను మరువజాలను. నా అభ్యున్నతికి తోడ్పడినవారిని కృతజ్ఞతతో తలంచడం నా తక్షణమే గాదు.

అట్టివారికి ఏదో రంగుటెక్స్ వ్యూ (అసలు ఆ ఇంటర్వ్యూ జరుగనేలేదు) జరిగినట్లు ఊహించుకొని నేను యేమేమో పల్కానని ప్రచురించి, రూపవాణిలో ఒకరు బహిరంగలేఖ వ్రాశారు. ఇంటర్వ్యూ జరుగనేలేదు కాబట్టి అందలి విషయములన్నీ సత్యదూరములని తెలుపుగా నా మనవి.

— చిత్తూరు నాగయ్య.

జగతల ప్రతాప్

చిత్రమెట్లున్నా నాలుగు గంటలసేపు వచ్చినట్లు తూర్పోవాలి. ఇది కల్పననేమో బాగానేవుంటుంది. అంతే నాలుగు ణాలిచ్చిన సామాన్య ప్రేక్షకునికి 11 వేల అడుగులకు బదులు 29 వేల అడుగుల ఫిలిం లభ్యంకావడం సుగుణమేగదా!

పైపెచ్చు మూండింతు స్త్రీపంచెం, ఒక్క గంటసేపు తెరకెక్కిన తకతోం తో కలిసిన దివ్యమైన పాటకచ్చేరి అవన్నీగూడా నాలుగణాలతోనే లభ్యమౌతున్నందువల్లనే కాబోలు సామాన్య ప్రేక్షకులు అభిమానిస్తున్నారు. చదువుకున్నవారికి అర్థమం ఒక చిక్కు లేదు. ఒక అమృతాంజనంబుడ్డి వుంచుకొనేగాని పొద్దుపుచ్చడం లేదు. "లోకోభిన్నరుచిః" అన్నారు విశ్వనాథ రాముడు.

"ఇతర పాపఫలము లిట్లువచ్చినయట్లు
వ్రాయవయ్యా మిత్ర వనజభవుడ
ఇట్టి సినిమ లెన్నడు వీక్షించు దుర్గతి
తలను వ్రాయవలదు వలదు వలదు"

•

'కాదంబరి':— కథ, మాలతీమాధవం మాదిరి కళాపూర్ణంగావున్నా సెట్టింగులు, నటన, ఫోటో, అన్నీ వారెవా! బాగున్నవంది. మిత్ర

ఒంగోలు పశువులసంత మామూలు స్థలంలో జరుపుకొనుటకు వీలులేకుండా జిల్లాబోర్డు నేరపెట్టినందున, యీయేడుసంత దారా గోపాలకృష్ణగారి తోటలో 25 నుండి 29 వరకు జరుపుతారు.

గుడ్లవల్లేరు గ్రామం పార్టీలన్నీ ఏకమై, ఊర్లో హైస్కూలు స్థాపనకు లక్ష రూపాయలు వసూలు చేసుకున్నారు.

మోదర్తి కృష్ణమూర్తిగారు బెజవాడనుండి 'జన్మభూమి' అను తెలుగు దినపత్రిక నడుపుటకు అన్ని యేర్పాట్లు పూర్తిచేసుకున్నారట.

రేపల్లెలో సెకండుగ్రేడ్ కాలేజి స్థాపనకు రెండులక్షల రూపాయలు వసూలు చెయ్యాలని గుంటూరుజిల్లాబోర్డు అధ్యక్షులు సి. వి. కృష్ణయ్యచౌదరిగారు కోరారు.

సభలు : సమావేశాలు

గుంటూరుజిల్లా రైతుమహాసభ

ఏప్రెల్ 25 : : గోవాడ.

అధ్యక్షులు: శ్రీ ఆచార్యరంగా
ప్రారంభకులు: శ్రీ యం. భక్తవత్సలం
పతాకోత్సవం: శ్రీ గొట్టిపాటి వెంకటసుబ్బయ్య

వైజ్ఞానిక మహాసభ.

అధ్యక్షులు: శ్రీ కల్లూరి చంద్రమౌళి
ప్రారంభకులు: శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు
శ్రీ వి. వి. గిరి రామానాయుడు, మైనేని మున్నగు నాయకులు గూడ ఉపన్యసించెదరు.

జగత్కథ:

(మురలీధర కొరకు)

వారి ఆకస్మికమైన ఒత్తిడిమీద కాపాడేలందునై ట్రూమన్ దర్బారు ఆర్భాటపెడతాడా అనే సందేహం యీనాడు కలిగివున్నది.

ఇండియావల్ల రూజ్‌వెల్టు శ్రద్ధవహించారు కాని, చర్చిల్ సామ్రాజ్యవాదాన్ని త్రోసి రాజని స్వతంత్రంగా వర్తించలేకపోయినారు. ఈ విషయంలో రూజ్‌వెల్టుకన్నా ధైర్యంగా ట్రూమన్ ప్రవర్తిస్తారని అనుకోము. యుద్ధాన్ని మాత్రం రూజ్‌వెల్టువలెనే ట్రూమన్ కూడా కొనసాగిస్తారట. ఏ షరతుగా అధ్యక్షులు లొంగిపోవేగాని, వారితో సంధి కుదరదని ప్రకటించేసేవారు.

శాన్‌ఫ్రాన్సిస్కో రంగానికి వెళ్తాము. అక్కడికి వెళ్ళిన మన "ప్రతినిధులు" కేవలం కేతిగాడు, బంగారక్క లాంటివారని అమెరికాలో గూడా తెలిసిపోయింది. 'భారత దేశము ప్రతినిధిసంస్థ' ఒకటి అక్కడ వెలసింది. మనదేశంలో వచ్చిన మాట్లాడడానికి అనుమతి ఏర్పడింది. దానికి అసలైన ప్రతినిధిగా మహాత్మాగాంధిని ఎన్నుకొన్నారు. ఆఫ్రికా, వెస్టిండీస్, పోర్టోరికో, ఇండోచైనా దేశాల ప్రతినిధులను కొందరిని ఈ సంస్థ శాన్‌ఫ్రాన్సిస్కోకు పంపుతున్నది. ఇండియా రాజకీయ నిర్బంధితులను విడిపించమని చర్చిల్‌ను పోర్టోరికో (అమెరికా కాలనీ) బందీలను విడిపించమని అమెరికా ప్రెసిడెంటును వీరు అడగదలచుకున్నారట.

* * *

ఫ్రాన్సిస్కోసభ జరగడానికి ముందుగా అయిదు పెద్దరాజ్యాల విదేశాంగమంత్రులు కూడి ఆలోచించుకుంటారట. అయిదింటిపేర్లు: రష్యా, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, చైనా.

ట్రూమన్ కోర్కెను మన్నించి స్టాలిన్ దాదా మొలొటోవును ఫ్రాన్సిస్కోసభకు పంపిస్తున్నారు. ట్రూమన్ చక్రవాదివాడని స్టాలిన్ ఎరుగును. అందుచేత అతడెంతవరకు రూజ్‌వెల్టు ధ్యేయం పాటిస్తాడో తెలియదు. కనుక తనమనిషి సభలో ఒకరుంటే ఎందుకైనా మంచిదిగదా అని స్టాలిన్ యోచించారని అంటున్నారు.

ఇంగ్లండులో బెవిన్-బ్రాకెన్ సంఘర్షణ పెద్దయుద్ధం కాలోగా చర్చిల్ సమయస్ఫూర్తి రక్షించింది. బెవిన్ లేబర్‌పార్టీ మంత్రి, బ్రాకెన్ చర్చిల్ పార్టీ మంత్రి. పరిశ్రమ, ఇతర సాంఘిక వ్యవహారాలు ప్రభుత్వ ఆధీనంగా జరగాలని బెవిన్ అంటారు. కాదు, వ్యక్తిస్వేచ్ఛకే అనగా పెట్టుబడిదారుల వ్యక్తిస్వాతంత్ర్యానికే ఎక్కువ అవకాశం రాజ్యంలో వుండాలని బ్రాకెన్ వాదం.

సిద్ధాంతాల చర్చలో మంత్రులు ఒకర్నొకరు నిందించుకున్నప్పటికీ, సర్కార్ పనిపాటు క్రమముగా ఒద్దికతో సాగిస్తున్నారుగనుక మునిగిపోయిందేమీ లేదని, నవ్వి చర్చిల్ పార్లమెంటులో తప్పించుకపోయినారు.

* * *

జపానుపై స్పెయిను యుద్ధం ప్రకటించింది. జనరల్ ఫ్రాంకో ఎంతటి ఫాసిస్టు విరోధులయినారు! సామ్రాజ్య విరోధులు, సామ్రాజ్య పక్షపాతులుగా మారిపోగా లేనిది, ఇదొక అబ్బురమా!

వార్సాకు మూలంగా పిలిపించుకున్న పోలిష్ ప్రతినిధుల సంగతి ఏమైనదీ? అని లండన్‌లోని పోలండు గవర్నమెంటు పెద్దగోలచేస్తున్నది. వారి ఆచూకీ మాత్రం ఇంతవరకు కనిపించడం లేదు.


గ్రీసులో ఏర్పడిన కొత్త ప్రభుత్వం, ఇదివరకటి దానికన్నా తమకు వ్యతిరేకమైనదని సహజంగా కమ్యూనిస్టులు వ్యతిరేకిస్తున్నారు. ఇది చర్చిల్ వరస. ఇక్కడ ఇంతకన్నా భిన్నంగా జరగడం అసంభవం.



వెంకటేశ్వర ఆయుర్వేద నిలయం
చింతలూరు
బ్రాంచి: ట్రంకురోడ్డు, నెల్లూరు.
శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.

సీత, లక్ష్మి, సరస్వతి, సావిత్రి, దమయంతి,
మొదలగు మన మహాతల్లులు కట్టిన చీరెల రకాలెలా వున్నవో
ఒకసారివచ్చి చూడండి.
విధేయులు,
దివాకర స్టోర్సు
ట్రంకురోడ్డు :: :: :: నెల్లూరు.

నెల్లూరులో ప్రసిద్ధిగాంచిన యం. కె. కోరాగారి
దంతములు కట్టు ఆసుపత్రి.



కృత్రిమదంతములు ఒక్కొక్కటిగాగాని,
పూర్తిసెట్టుగాగాని కట్టబడును.
పండ్లు కట్టడమేగాదు, దంత - చిగుళ్ళ చికిత్సగూడ చేయబడును. చెడిపోయిన పండ్లు బాధలేకనే సునాయాసముగా తీసివేయబడును.
డా॥ యం. కె. కోరా, ట్రంకురోడ్డు, నెల్లూరు.

యీ నాటకాన్ని మీరు యింతకు ముందు చూచియుంతకపోతే
చూచిన వారిని అడిగి చూడండి.
1—5—45 రాత్రి 10 గం లకు మంగళవారం
★ గూడూరు హాలులో ★
అహోహ
రమణారెడ్డి ★ విశ్వనాథ్ ★ చంద్రశేఖర్

Printer, Publisher & Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, Danduvari St, Nellore (S.I.)